నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
ఆదివారం | జనవరి 26. 2025 | www.navatelangana.com

నేరస్తులకు శిక్ష పడే విధంగా పారదర్శకంగా పనిచేయాలి

- జిల్లా ఎస్పీ జై జానకి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఇన్వెస్టిగేషన్ ప్రక్రియలో పూర్తి పారదర్శకతతో నేరస్తులకు శిక్ష పడే విధంగా పని చెయ్యాలని జిల్లా ఎస్పిడి జానకి పోలీస్ అధికారులకు సూచించారు. శనివారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నందు డీఎస్పీ, సీఐ, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ అధికారులతో లాంగ్ పెండింగ్‌లో కేసుల పరిష్కారం, ఎస్సీ ఎస్టీ, ఉమెన్ ఎగైనెస్ట్ కేసులు, పరిష్కారం,యాక్ట్ కేసులపై నేర సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ ల వారిగా ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలి దాని గురించి డీఎస్పీ, సిఐల స్థాయిలో రివ్యూ చేసి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి సిడి ఫైల్ ను, అందులో ఉన్న డాక్యుమెంట్స్ ను పరిశీలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. పెండింగ్ ఉన్న సీడీ నెంబర్లు తీసుకోవాలన్నారు. ప్రతి ఫైల్ లో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం సీడీ ఫైల్ పొందుపరచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డిసిఆర్బి డీఎస్పీ రమణా రెడ్డి, లు, ఇన్స్పెక్టర్, అందరూ ఏస్.హెచ్.ఓ లు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) బహిరంగ సభకు తరలిన నాయకులు

నవతెలంగాణ-మహబూబ్ నగర్

సంగారెడ్డిలో జరుగుతున్న సీపీఐ(ఎం) మహాసభల బహిరంగ సభకు శనివారం జిల్లా నుండి సీపీఐ(ఎం)పార్టీ శ్రేణులు బయలుదేరి వెళ్లారు. రెండు బస్సులకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు జెండా ఊపి ప్రారంభించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, బొల్లె చంద్రకాంత్‌ప్రశాంత్, భరత్ ,తిరుమలయ్య,లింగం గౌడు,ఈశ్వర్ నందు పాల్గొన్నారు,.

మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి : దివిటిపల్లి డబల్ బెడ్ రూమ్ కాలనీ నుండి సీపీఐ(ఎం) మహాసభలకు బయలుదేరిన పార్టీ శ్రేణులు సంగారెడ్డి జిల్లా కేంద్రంలోజనవరి 25 నుండి 28 వరకు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. సీపీఐఈ(ఎం) 4వ రాష్ట్ర మహాసభల బహిరంగ సభకు దివిటిపల్లి డబల్ బెడ్ రూమ్ కాలనీ నుంచి ఆ పార్టీ శ్రేణులు శనివారం బయలు దేరారు. బస్సును ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చంద్రకాంత్, కడియాల మోహన్, రాజ్‌కుమార్ తదితరులున్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ- నవాబ్ పేట

మండల పరిధిలోని జంగమయ్యపల్లి గ్రామానికి చెందిన బైండ్ల నిర్మలమ్మ క్యాన్సర్ వ్యాధితో వారం క్రితం చనిపోయారు.అలాగే ఆమె భర్త బైండ్ల చెన్నయ్య అనారోగ్యంతో 2 సంవత్సరాల క్రితమే మరణించారు. వారికి ఇద్దరు కుమార్తెలు ఒక కొడుకు ఉన్నారు. చిన్నవయసులోనే ముగ్గురు పిల్లలు వారి తల్లి తండ్రిని కోల్పోయి అనాథలు అయ్యారని తెలిపారు. వారికి గ్రామ బీజేపీ కార్యకర్తల తరఫున 8500 రూపాయలు ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేశారు.

కరాటే మార్షల్ ఆర్ట్స్ తో దేహదారుఢ్యం పెంపు

- కింగ్ షోటోకాన్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ
- విద్యార్థులకు బెల్టుల ప్రదానం



నవ తెలంగాణ-మహబూబ్‌నగర్

కరాటే మార్షల్ ఆర్ట్స్‌తో దేహదారుఢ్యం పెంపొందుతుందని కింగ్ షోటోకాన్ కరాటేడూ ఇండియా ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ అన్నారు. జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీ రోడ్డు స్కూల్ ఆవరణలో శనివారం విద్యార్థులకు బెల్టులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే లో మెరుగైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వివిధ బెల్టులు అందజేసినట్లు తెలిపారు. ఉమ్మ ఖీజ్రా బేగం గ్రీన్ నుంచి బ్లూ బెల్టు, కె.తనిష్ ఎల్లో నుంచి ఆరెంజ్ బెల్ట్, మహ్మద్ ఇబ్రెజ్ వైట్ నుంచి ఎల్లో, మహ్మద్ బిలాల్ అజం వైట్ నుంచి ఎల్లో బెల్టులు పొందినట్లు తెలిపారు. ప్రస్తుత సమాజంలో కరాటే మార్షల్ ఆర్ట్స్ కు ఎంతో ప్రాధాన్యత ఏర్పడిందన్నారు.

29న జడ్చర్ల కు మందకృష్ణ మాదిగ రాక

- ఎమ్మార్పీఎస్ ఉమ్మడి పాలమూరు

జిల్లా ఇంచార్జి టైగర్ జంగయ్య మాదిగ

నవతెలంగాణ- మిడ్జిల్

లక్ష డబ్బులు వెయ్యి గొంతులు కార్యక్రమంలో భాగంగా ఈనెల 29న జడ్చర్ల చంద్ర గార్డెన్ లో జరిగే సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ హాజరవుతున్నట్లు ఉమ్మడి పాలమూరు ఎమ్మార్పీఎస్ ఇంచార్జి టైగర్ జంగయ్య మాదిగ తెలిపారు. శనివారం మండలంలోని దోనూరు గ్రామంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న హైదరాబాదులో నిర్వహిస్తున్న మహాసభను విజయవంతం చేయడానికి సన్నాక సమాసాన్ని నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు.ఎస్సీ వర్గీకరణను తెలంగాణ రాష్ట్రం లో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ లో వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం ఈ నెల 29 న జడ్చర్ల నిర్వహించే జిల్లా సన్నాహక మహా ప్రదర్శన ను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు.కార్యక్రమంలో ,దోనూర్ గ్రామ అధ్యక్షులు ధనరాజ్,డప్పు సంఘ అధ్యక్షులు వంశీ,పరుశురాములు,రాజు, జంగయ్య, లక్ష్మయ్య,శేఖర్, అంజి, నర్సింహా, లాలు,బాలకృష్ణ, చందు, మహేష్,తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలలో లబ్ధి పొందడానికి గ్రామ సభలు

- ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ బాబు

నవతెలంగాణ- మిడ్జిల్

స్థానిక ఎన్నికలలో లబ్ధి పొందడానికే కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలల్లో గ్రామసభలు నిర్వహిస్తుందని ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నదని, కాంగ్రెస్ పార్టీకి రాబోవు రోజులలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ బాబు కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలం రాణి పేట గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షులు నరేష్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సంవిధాన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు, దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధంగా అంబేద్కర్ ను అవమానించిందో దేశ ప్రజలందరికీ తెలుసు అని తెలిపారు. స్వాతంత్రం ఏర్పడినప్పటి నుండి చాలా సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉన్న పార్లమెంటులో అంబేద్కర్ చిత్రపటం లేకుండా అవమానించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. రాష్ట్రంలో 10 సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీఅధికారంలో ఉన్న పేద ప్రజలకు ఒరుగబెట్టిందేమి లేదని కుల రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్న కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీ ఒకటేనని విమర్శించారు.అంబేద్కర్ అంటరాని వాడిగా, కులవ్యక్షతకు గురై ఎన్నో ఎన్నో ఇబ్బందులు పడ్డ పేద ప్రజలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కిందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఓటు హక్కు ఉండాలని ఓటు ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని ఓటు హక్కును కల్పించిన ఘనత అంబేద్కర్‌కు దక్కిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొంగలి శ్రీకాంత్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృష్ణయ్య , జిల్లా అధికార ప్రతినిధి బాలవర్ధన్ గౌడ్ , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి, మండల ఉపాధ్యక్షులు ఎల్లయ్య , మండల ప్రధాన కార్యదర్శి వాసుదేవ్, మహిళ నాయకురాలు చందన మల్లేష్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెల కట్టలేనివి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-మహబూబ్ నగర్

పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెల కట్టలేనివి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు . శనివారం 76వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబ్ నగర్ రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ మున్సిపాలిటీ లోని పారిశుద్ధ్య కార్మికులకు ఆయన ఫ్యామిలీ కిట్స్ మరియు బెడ్ షీట్స్ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీరు కష్టపడితేనే పట్టణం పరిశుభ్రంగా ఉంటుందన్నారు. పట్టణ ప్రజల కంటే ముందుగా నిద్రలేచి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజారోగ్యం లో మీరు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని వారి సేవలను కొనియాడారు.కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ లయన్ నటరాజ్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దక్కని రాజ్యాంగ ఫలాలు

- కూడు గూడు, గుడ్డ కరువు
- హక్కులను ప్రశ్నిస్తే అణిచివేతలు
- రాజ్యాంగబద్ధానికి దూరంగా మంత్రుల మాటలు
- 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రత్యేక కథనం

దేశవ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు. నాడు రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు ఫలాలు అందరికీ సమానంగా దక్కాలని చెప్పారు. ఏండ్లు గడిచినాకొద్దీ రాజ్యాంగ ఫలాలు.అందరికీ సమానంగా దక్కకపోగా ఇప్పటికీ కూడు, గూడు, గుడ్డ లేని వారు నూటికి 20 శాతానికి పైగానే ఉన్నారు.విద్యా ఉద్యోగం రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వాలే ఉచితంగా అందించాలి. గద్వాల జిల్లా ఐజ గట్టు వంటి ప్రాంతాలలో నేటికీ 40 శాతానికి మించి అక్షరాస్యత లేదంటే మన రాజ్యాంగ ఫలాలు ఏ స్థాయిలో అందుతున్నాయో మనకు అర్థమవుతుంది.గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రాజ్యాంగబద్ధంగా వ్యవహరిస్తామని చెబుతున్న పాలకుల మాటలు నీటి మూటలుగా మిగులుతున్నాయి. 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రత్యేక కథనం.





నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కరువు కాటకాలకు వలసలకు నిలయం. ప్రతి ఏటా 15 లక్షలకు పైగా దళితులు గిరిజనులు పేదలు ఈ ప్రాంతం నుంచి వలస పోతుంటారు. అయితే 10 ఏళ్లగా సాగునీటి వనరులు మెరుగు కావడం చేత ఉపాధి లభిస్తుంది. వాస్తవమైనప్పటికీ నేటికీ 40 శాతానికి పైగా ప్రజలు అక్షరాస్యతకు దూరంగా ఉన్నారు. మరో 20 శాతానికి పైగా కుడు,గూడు నీడ,లేనివారు దయనీయ స్థితిలో ఉన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో సొంతింటి జాగా లేకపోవడం అనేకమందికి ఇల్లు లేకపోవడం దురదర్శకరం.అధికారిక లెక్కల ప్రకారం వనపర్తి జిల్లాలో 27,146 మందికి సొంత ఇండ్లు లేవు. మహబూబ్‌నగర్ జిల్లాలో 39,487 నాగర్ కర్నూల్ జిల్లాలో 99వేల 435, గద్వాల జిల్లాలో 2936 ,నారాయణపేట జిల్లాలో 32,393, మంది కి సొంత ఇల్లు లేవు. మొత్తం 1,87,585 మందికి సొంత ఇండ్ల నిర్మాణం అవసరం. ప్రజాసంఘాలు వివిధ పార్టీలు చెబుతున్న వివరాల ప్రకారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఆరు లక్షల మందికి సొంత ఇల్లు నిర్మాణం చేయాల్సింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన సర్వే సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లాలో 9450 ఇండ్లు మంజూరైయితే 63,441 దరఖాస్తులిచ్చారు. నాగర్ కర్నూలు జిల్లాలో 13,960 మంది ఇల్లు రాగా 50,232 మంది దరఖాస్తు చేసుకున్నారు. గద్వాల జిల్లాలో పదివేల 550 మందికి గాను 27,165 మంది దరఖాస్తు చేసుకున్నారు. వనపర్తి జిల్లాలో 6232 మందికి గాను 339 మంది నారాయణపేట జిల్లాలో 65009లకు గాను 40,581 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇన్నేళ్ల స్వతంత్ర భారతంలో నేటికీ సొంత ఇల్లు లేవంటే పాలకుల చిత్తశుద్ధి ఏమి రకు ఉందో మనకు అర్థమవుతుంది. ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్బ్‌గర్ జిల్లాలో 75శాతం ఉంటే గద్వాల జిల్లా ఐజ, గట్టు, మక్తల్ ,మల్దకల్ మండలాల పరిధిలో 40 శాతానికి మించి అక్షరాసత లేదు. గట్టు లో పైలట్ ప్రాజెక్టు ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులు కేటాయించినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం పాలకుల వైఫల్యం వల్ల అక్షరాస్యత పెరగడం లేదు. సాగునీరు వచ్చి దిగుబడి పెరిగినప్పటికీ వలసలు నేటికీ ఉన్నాయి. గల గతంలో 15 లక్షల మంది వలసలు పోతే ఇప్పుడు ఆరు ఏడు లక్షలకు పైగా వలసలు పోతున్నారని తెలుస్తుంది. ముఖ్యంగా కొడంగల్ కోస్గి మక్తల్ నారాయణపేట మండలాల పరిధిలో వలసలు అధికంగా ఉన్నాయి వనపర్తి జిల్లా ఖిలా ఘణపూర్, గోపాల్పేట్ ,అచ్చంపేట పరిధిలో అధికంగా వలసలున్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి న్యాయం చేయాలని వారు కోరారు.

రాజ్యాంగ పలాలు సమానంగా దక్కాలి

రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ పొలాలు సమానంగా పొందే విధంగా విధానం నిర్ణయాలు చేయాలి. గతంలో రెండు పడకల గదులు ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లు ప్రచారానికి పరిమితమయ్యాయి. ఇంటి నిర్మాణం ఒక్క అడుగు కూడా ముందుకు పోవడం లేదు. ఉద్యోగాలు వేతనాల పెంపు క్రమబద్ధీకరణ వంటి ఊసే లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ భద్రత, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి.

వర్థం పర్వతాలు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నాగర్ కర్నూల్

ఇచ్చిన హామీలకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నది

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి సిద్ధంగా ఉంది. త్వరలోనే ఇందిరమ్మ ఇడ్లు రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా అమలు చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకుంటాం. ప్రతిపక్షాలు విమర్శలు చేయడం మానుకొని పరిపాలన సవ్యంగా సాగడానికి తగు సలహాలు సూచనలు ఇవ్వాలని కోరుతున్నాం. లేనిచో ప్రజాపాలనకు అడ్డు తగిలితే ప్రజలే బుద్ధి చెబుతారు.

కసిరెడ్డి, నారాయణరెడ్డి ఎమ్మెల్యే కల్వకుర్తి

18 సం.లు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటర్‌గా నమోదు చేసుకోవాలి: కలెక్టర్



మహబూబ్‌నగర్‌లో..



గండీడ్‌లో..



నవాబ్‌పేటలో..

నవతెలంగాణ-మహబూబ్‌నగర్

జిల్లాలో యువత 18 సంవత్సరాలు నిండిన వారందరూ నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో జాతీయ ఓటర్ దినోత్సవం నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ ఓటు హక్కును కలిగిన ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో తమ ఓటు హక్కును విని యోగించు కోవాలని అన్నారు. జనవరి 25 న ప్రతి సంవత్సరం జాతీయ ఓటర్ దినోత్సవం నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం ":ఓటు మించి ఏమీ లేదు నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను" అనే అంశంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18 సంవత్సరంలు నిండిన కొత్త ఓటరులను అందరినీ ఓటర్ గా నమోదు చేయించాలని అన్నారు.ఓటర్ నమోదుకు స్వీప్ అవగాహన కార్యక్రమాలు,స్కూల్,కాలేజీ లో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.18 సం.లు పూర్తి అయిన ప్రతి ఒక్కరినీ ఓటర్ గా నమోదు చేయించాలని అన్నారు.ఈ సందర్భంగా ఓటు హక్కు ప్రాముఖ్యత పై నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థు లకు కలెక్టర్ సర్టిఫికెట్ లు అంద చేశారు. సీనియర్ సిటిజన్ ఓటర్ లను సన్మానించారు. ఈ కార్యక్ర మంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు పాల్గొన్నారు.ఓటు హక్కు ప్రాధాన్యత పై జిల్లా కేంద్రం లో ర్యాలీ జిల్లా కేంద్రం లో స్టేడియం గ్రౌండ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా స్టేడియం గ్రౌండ్ వరకు నిర్వహించిన ఓటర్ల అవగాహన ర్యాలీని రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు జెండా ఊపి ప్రారంభించారు.ర్యాలీలో ఆర్‌డిఓ నవీన్,అర్బన్ తహశీల్దార్ ఘన్సీ రాం పాల్గొన్నారు.

బాలానగర్ : 18 సంవత్సరాలు నిండిన ఓటర్ నమోదుపై బాలికల,బాలులకు అవగాహన కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఉన్నప్పటికీ అవగాహన సదస్సును నిర్వహించారు.

నవాబ్‌పేట : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి మండల తహసీల్దార్ శ్రీని వాసులు,ఎంపీడీవో జయరాం నాయక్ ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్స వాన్ని పురస్కరించుకొని భారీగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ నాగ్య నాయక్ డిప్యూటీ తహసీల్దార్ గాయత్రి గిర్దవార్లు కిరణ్ కుమార్ ప్రవీణ్ కుమార్, సూపరిం టెండెంట్ గాయత్రి గోవిందరెడ్డి, కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి, ఉపాధి ఏపీవో జ్యోతి, ఏపీఎం జీవరత్నం,హెడ్ కానిస్టేబుల్ సురేష్ బాబు, సిబ్బంది వివిధ పార్టీల నాయకులు, పాల్గొన్నారు.

గండీడ్ :ప్రతీ ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ మాధవి సూచించారు.జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలో అధికారులు,విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అధికారులు,సిబ్బంది,విద్యార్థులు కలిసి ఓటు హక్కు పై ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో ఆర్ ఐలు యాసీన్, ఫయాజ్ తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బుద్ధుని మార్గంలో నడువాలి: బీల్‌ఐఏ



నవతెలంగాణ-హన్వాడ

మంచి పనులు చేయాలని,మంచి చూసి బుద్ధుని మార్గంలో మనమందరం నడువాలని బుద్దిస్ట్ లైట్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో తిరుమల గిరికొనగట్పల్లి గ్రామంలో నీ ప్రాతమిక పాఠశాల లో విద్యార్థుల కు బెంచీలు అందచేశారు. ముందుగా గౌతమ బుద్ధునికి బాబాసాహెబ్‌ఈ అంబేద్కర్‌కి పూలమాల వేశారు. కార్యక్రమానికి ముఖ్యహతిలుగా ఉపేక్ష మినరబుల్ ఉపేక్ష బంటీ లు హాజరై మాట్లాడారు. నిత్యం మన జీవితంలో సత్యం మాట్లాడాలి. విద్యార్థుల కు మొదటి గురువు అమ్మ అని పాఠశాల లో గురువులు చెప్పిన అన్ని విషయాలని తెలుసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుండి మంచి ఆలోచన తో ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో బీల్‌ఐఏ మెంబెర్ డాక్టర్ నాగయ్య ప్రవీణ్మా కుమార్, మాజీ సర్పంచ్ బాలకిష్టయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటయ్య ,అరుణ, పంచాయతీ కార్యదర్శి మాజీ సర్పంచ్ గంగపురి నీరటి శ్రీనివాసులు, జోగువాసు,ఉపాధ్యాయులు,పంచాయతీ కార్యదర్శి సుభద్ర ఆదిలక్ష్మయ్య పాల్గొన్నారు.

నేడు దేపల్లిలో నాలుగు పథకాల ప్రారంభం: ఎంపీడీఓ

నవతెలంగాణ -నవాబ్ పేట

మండల పరిధిలోని దేపల్లి గ్రామంలో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాలుగు పథకాలైన ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఉచిత రేషన్, కార్డుల పంపిణీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అనే నాలుగు పథకాలను దేపల్లి గ్రామంలో పలువురు ప్రముఖులు పథకాలను అమలు చేస్తూ లబ్ధిదారులకు అందజేస్తామని ఎంపీడీవో జయరామ్ నాయక్ తెలిపారు.

కార్పొరేషన్‌గా మారడం చారిత్రాత్మక ఘట్టం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి చివరి చైర్మన్ గా ఉండడం ఆనందం
- చైర్మన్ ఆనంద్
- ఘనంగా మున్సిపల్ కౌన్సిల్ వీడ్కోలు సమావేశం



నవ తెలంగాణ-మహబూబ్‌నగర్

ఈ మున్సిపల్ కౌన్సిల్లోని కార్పొరేషన్‌గా మారడం ఒక చారిత్రాత్మక ఘట్టమని,సుహృద్భావ వాతావరణంలో గత కౌన్సిల్ సమావేశాలు జరిగాయని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మున్సిపల్ వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, శనివారం కౌన్సిల్ సభ్యుల మొఖాల్లో సంతోషం నిండుగా కనిపిస్తుందన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకు వారు ఇచ్చిన హామీలను, మాటను నిలబెట్టుకోవడం జరిగిందనే సంతృప్తితో అందరూ కూడా ఉన్నారన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి వార్డులో కావాల్సిన అన్ని రకాల అభివృద్ధి పనులకు కౌన్సిల్ లో పెట్టుకొని వాటిని ఆమోదించుకొని కాలనీలను అభివృద్ధి చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.అదృష్టవశాత్తు నేను ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత నిధులు కూడా మంచిగా వచ్చాయని ఆయన చెప్పారు. మన మహబూబ్ నగర్ కార్పోరేషన్‌గా అప్ గ్రేడ్ చేసుకోవడం జరిగింది కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అధిక నిధులు తెచ్చుకొని త్వరితగతిన అభివృద్ధి పనులు చేసుకుందామని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ మున్సిపాలిటీ నుంచి ఇప్పుడు స్పెషల్ క్యాటగిరి కి మనం పోతున్నామన్నారు.మున్సిపల్ కార్పొరేషన్ గా మన గౌరవాన్ని పెంచుకోవడం జరిగిందన్నారు. మీ కౌన్సిల్ హయాం లోనే జరగడం కూడా గొప్ప విష యన్నారు. మున్సిపల్ కొత్త చైర్మన్ గా ఆనంద్ గౌడ్ పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత పార్టీలకు అతీతంగా అందరినీ కలుపుకొని పోవాలని సూచించానని, ఎక్కడ చిన్న పొరపొచ్చాలు కూడా లేకుండా సుహృద్భావ వాతా వరణంలో కౌన్సిల్ ను నడిపించి, మహబూబ్ నగర్ వారసత్వాన్ని కాపాడారని సంతోషం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య బద్ధంగా మహబూబ్ నగర్ పనిచేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కొత్వాల్ ,మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ బేకరీ అనిత, మధుసూదన్ రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ- నవాబ్ పేట

రేకులచౌడపూర్ గ్రామపంచాయతీలో చాకలి సత్యమ్మ అనారోగ్యంతో మరణించింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు రఘు వీర్ శర్మ తన వంతు సహాయంగా రూ.5వేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ నాయకులు అందించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యమ్మ మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో రేకుల చౌడాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘు వీర్ శర్మ ,స్కూల్ చైర్మన్ రమేష్ గౌడ్ ,మాజీ వార్డ్ మెంబర్ చేగూరి యాదగిరి, గోపాల్ గౌడ్ ,రఘు యాదవ్, ఎండీ పాషా, వడ్డే నరేష్ ,వడ్డే శ్రీను ,కాసుల బాధ తిరుపతి ,ఎండీ మక్బూల్ తదితరులు పాల్గొన్నారు.

టీడీసీఏ అంతర్ జిల్లా టోర్నీకి ఉమ్మడి జిల్లా జట్టు

- 27 నుంచి హైదరాబాద్లో టోర్నీ

నవ తెలంగాణ -మహబూబ్‌నగర్

తెలంగాణ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (రూరల్) ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీ నుంచి 31 వరకు టీడీసీఏ అంతర్ జిల్లా అండర్-17 టీ-20 నాకౌట్ టోర్నమెంట్ హైదరాబాద్ లోని దోమల్ గూడలోని ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల మైదానంలో ఉంటుందని టీడీసీఏ కన్వీనర్ నవీన్ కుమార్ తెలిపారు. ఈ టోర్నమెంట్ లో పాల్గొనే ఉమ్మడి జిల్లా జట్టు ఎంపికను జిల్లా కేంద్రం క్రిస్టియన్ పల్లిలోని బ్రదర్ హుడ్ క్రికెట్ అకాడమీలో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రతిభకనబరిచిన వారిని తుది జట్టుకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. అంతర్ జిల్లా టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచే రంగారెడ్డి, మహబూబ్బ్‌గర్, నల్గొండ జిల్లాల జట్ల నుంచి చెరో ఆరుగురు క్రీడాకారులను ఎంపికచేసి తెలంగాణ అండర్-17 ఏ-టీమ్ కు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ టీమ్ మార్చి 22 నుంచి 31 వరకు హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో యుఎస్ఏ క్రికెట్ అకాడమీ జట్టుతో మ్యాచ్ లు ఆడుతారని తెలిపారు. గ్రామీణ క్రీడాకారులకు టీడీసీఏ ఎంతో గొప్ప అవకాశాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని టీ-20 టోర్నమెంట్ లో తమ ప్రతిభ చాటుకోవాలని కోరారు. టోర్నీలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.



..ఉమ్మడి జిల్లా టీడీసీఏ జట్టు

రవితేజ, దుర్గ (వనపర్తి), శ్రీహర్షిత్, హర్షవర్ధన్, రిత్విక్, సోహైల్ (షాద్ నగర్), అర్షద్, అఖిల్, సాత్విక్ , రాంచరణ్ (అచ్చంపేట), సయిద్ (వడ్డేమాన్), అబ్దుల్ వాసే, సంజయ్, బీరేందర్, కుమార్, దక్షపాటిల్ (మహబూబ్ నగర్), జట్టు కోచ్ గా సయ్యద్ నవాజ్ షా, మేనేజర్ గా డి.శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం



నవతెలంగాణ-గండీడ్

మండలంలోని చిన్న వార్వాల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం శనివారం ప్రధానోపాధ్యాయురాలు అరుణా దేవి అధ్యక్షతన నిర్వహించారు.ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తమ పిల్లలపై, వారి చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,విద్యార్థులందరూ పాఠశాలకు హాజరయ్యేలా తల్లిదండ్రులు చూసుకోవాలని విద్యార్థులకు ఫోన్లు ఇవ్వరాదని వారి తల్లిదండ్రులను కోరారు.పాఠశాలలో ఉన్న సమస్యలను విద్యార్థుల తల్లిదండ్రుల ముందు ఉంచారు.వారు స్పందిస్తూ సమస్యలు పరిష్కరించే విధంగా తమ వంతు సహాయంఅందిస్తామన్నారు. విద్యార్థులకు మధ్యాహ్నం నాణ్యమైన భోజనం అందించాలని తల్లిదండ్రులు కోరారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు బోరుకృష్ణయ్య,బి.మల్లేష్,కే. వెంకటయ్య,కే.సికిందర్, పాఠశాల మాజీ చైర్మన్ గడ్డమీది శ్రీనివాస్,కొండ మోని పవన్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
2
వనపర్తి
ఆదివారం | జనవరి 26. 2025 | www.navatelangana.com

గురుమూర్తిని కఠినంగా శిక్షించాలి: ఐద్వా



నవ తెలంగాణ వనపర్తి

హైదరాబాదులోని మీర్పేట ప్రాంతంలో ఇటీవల చోటు చేసుకున్న వెంకట మాధవిని హత్య చేసిన ఘటనలో హంతకుడైన రిటైర్డ్ జవాన్ గురుమూర్తిని కఠినంగా శిక్షించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సాయిలీల డిమాండ్ చేశారు. ఐద్వా ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని ఇందిరా కాలనీ లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సాయిలీల మాట్లాడుతూ మీర్పేట్ ఘటనలో రిటైర్డ్ జవాన్ గురుమూర్తిని కఠినంగా శిక్షించాలన్నారు. తన భార్య వెంకట మాధవిని హత్య చేసి మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా నరికి కుక్కర్లో వేసి ఉడకబెట్టినట్టు, ఎముకలను దంచి మెయిన్ వాల్లో, చెరువులో పడేసినట్లు నిందితుడే ఒప్పుకున్నాడని తెలిపారు. అతను వేరే వారితో సంబంధం పెట్టుకొని భార్య ను హత మార్చిన సైకోను శిక్షించాలన్నారు.నిందితునికి కఠినంగా శిక్ష పడాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరుద్ధరణ కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే మహిళలపై జరుగుతున్న హింస ను అరికట్టేందుకు సమాజంలో అవగాహన పెరగాలన్నారు. మహిళల భద్రతకు సంబంధించి ప్రభుత్వం మరింత కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సుమలత, లాలమ్మ, సభ్యులు అలివేల, జ్యోతి ,పావని, అశ్విని, జమున, జయంతి ,సోనీ ,రాధ జీవన, జయమ్మ, సూగురమ్మ, మనమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సమస్యల కోసం కృషి చేయాలి

- పీడీ ఉమాదేవి



నవతెలంగాణ -వనపర్తి

జిల్లాలో మహిళల సమస్యల సాధన కోసం కృషి చేయాలని డిఆర్డిఏ పీడీ ఉమాదేవి పిలుపునిచ్చారు. శనివారం వనపర్తి డిఆర్‌డిఏ కార్యాలయంలో భారతీయ మహిళా సమాఖ్య 2025 నూతన సంవత్సర క్యాలెండరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బాల్య వివాహాల నిర్మూలన, మహిళల సంక్షేమం అభివృద్ధికి పలు పథకాల ద్వారా ప్రభుత్వం కృషి చేస్తుందని, అందులో భాగస్వాములు కావాలన్నారు. మహిళల అణచివేతకు వ్యతిరేకంగా వారి హక్కుల రక్షణకై పోరాడాలన్నారు. మహిళలను గ్రామ ప్రాంతాల్లో చైతన్యవంతులను చేయాలన్నారు. మహిళల పురోగతికి ప్రభుత్వం పక్షాన తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు పి కళావతమ్మ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, కృష్ణవేణి, గీత, వనపర్తి పట్టణ కన్వీనర్ జయమ్మ కో కన్వీనర్లు భూమిక, శిరీష నాయకులు శ్రీదేవి, జ్యోతి, పద్మ, తాటిపాములదేవమ్మ, నీలమ్మ, సీపులి దేవమ్మ, కల్పన, లావణ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో చిన్నారి మృతి

నవతెలంగాణ- వీపనగండ్ల

రోడ్డు ప్రమాదంలో చిన్నారి మృతి చెందిన సంఘటన చోటుచేసుకున్నది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామానికి చెందిన గంగాధర్ ఎంపీడీవో కార్యాలయంలో టెక్నికల్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్నారు.గంగాధర్ కుమార్తె లోహిత ఏడాదిన్నర వయసు చిన్నారి పుల్గర్ చర్ల గ్రామంలో ఇంటిముందు ఆడుకుంటున్న సమయంలో శ్రీరంగాపూర్ నుంచి కల్వరాల వెళ్లే బులోరా వాహనం ఢీకొట్టడంతో మృతి చెందారు. గ్రామంలో విషాద చాలు అలుముకున్నాయి.

నేడు కోస్గి కి రానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

నవ తెలంగాణ మహ బూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా

ఆదివారం అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ పథకాలను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నారాయణపేట జిల్లా (కొడంగల్ నియోజకవర్గం) లోని కోస్గి మండలం చంద్రవంచ గ్రామంలో అట్టహాసంగా ప్రారంభించనున్నారు. ఆదివారం నారాయణ పేట జిల్లా పరేడ్ మైదానంలో జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం నారాయణపేట జిల్లా కేంద్రంలోని డీ.పీ.ఆర్. ఓ. కార్యాలయ ఆవరణలో సీఎం ప్రోగ్రామ్ కు వెళ్లేందుకు వాహనం అందుబాటులో ఉంటుంది. సీఎం ప్రోగ్రామ్ కు వచ్చే ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పరేడ్ మైదానంలో కార్యక్రమం ముగిసిన వెంటనే డిపిఆర్ఓ కార్యాలయానికి చేరుకోవాలని కోరుతున్నాము. సీఎం ప్రోగ్రామ్ కు వచ్చే ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు ఈ రోజు రాత్రి 8 గంటల లోపు తమ పేర్లను డీపీఆర్ఓ కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ సెల్ 9966889621 కు ఫోన్ చేసి రాయించ గలరు. పేర్లు నమోదు చేసుకునే మిత్రులు తమ తమ పాస్ పోర్ట్ సైజు ఒక ఫోటోను వెంట తీసుకుని రాగలరు.

ములుగు నియోజకవర్గంలో టాస్క్ రీజినల్ సెంటర్

- రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ మరియు శిశు సంక్షేమబి శాఖామాత్యులు డా.దనసరి అనసూయ సీతక్క

నవతెలంగాణ – మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



. నైపుణ్య శిక్షణ కేంద్రం ములుగులో.ఏర్పాటు కావడం సంతోషకరమని శ్రీ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ములుగు నియోజకవర్గంబిలోటాస్క్ రీజినల్ సెంటర్‌ను (తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ శిక్షణ కేంద్రంను రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ మరియు శిశు సంక్షేమబి శాఖామాత్యులు. డా.దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. నాణ్యమైన చదువు అందించాలని కోరుతున్న తరుణంలో ప్రతి యువత తను పొందిన రంగంలో నైపుణ్యత సాధించడం అత్యవసరమన్నారు. అందుకే టాస్క్ ఆధ్వర్యంలో స్కిల్ సెంటర్ ప్రారంభం కావడం శుభసూచకం అన్నారు.ఈ ప్రాంత యువత వృత్తిలో విజయం సాధించడానికి ఈ సెంటర్లు బాగా ఉపయోగపడతాయని ఆయన అభిప్రాయ పడ్డారు. మునుముందు యువతకు టాస్క్ ఎంత అవసరమో ఇప్పుడు ఏర్పాటు చేసే స్కిల్ సెంటర్లు ప్రారంభమైన తర్వాత మనకు తెలుస్తుందని ఆయన అన్నారు. మారుమూల జిల్లాలతో పాటు సాంకేతికంగా బాగా అభివృద్ధి చెందిన హైదరాబాదు లాంటి నగరాలలో సైతం స్కిల్ సెంటర్ల అవసరం ఉందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి యువతను ఉద్యోగాల కోసం జరిగే పరీక్షలలో పోటీ పడే విధంగా చేస్తుండగా మరోవైపు టాస్క్ ద్వారా స్కిల్స్ సెంటర్లు ఏర్పాటు చేసి యువతకు పరిశ్రమలు ప్రభుత్వ ఉద్యోగాలు ఐటి లాంటి రంగాలలో ఉపాధి పొందడానికి ఉపకరిస్తాయని ఆయన అన్నారు. ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేము కూడా ప్రయోగాత్మకంగా కల్వకుర్తి ప్రాంతంలో స్కిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయబోతున్నామని ఆయన అన్నారు. ఒకవైపు ప్రభుత్వం మరోవైపు టాస్క్ నేను చేస్తున్న వ్యక్తిగత ప్రయత్నం వల్ల తెలంగాణతో పాటు కల్వకుర్తి నియోజకవర్గం లో ఉన్న యువత కు మహర్దశ రాబోతుందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. రంగం ఏదైనా ఏ చదువులు చదివిన ఉపాధి పొందేందుకు టాస్క్ లాంటి సంస్థలు ఏర్పాటు చేసే శిక్షణ కేంద్రాలలో నైపుణ్యం పొంది ఉపాధి పొందాలని ఆయన పిలుపునిచ్చారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ యువత నిర్వీర్యం కాకుండా తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న స్కిల్ కేంద్రాల ఏర్పాటు సత్ఫలితాలు ఇస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

ఉరేసుకొని వ్యక్తి మృతి



నవతెలంగాణ -మదనపురం

మదనాపురం మండల కేంద్రంలోని డంపింగ్ యార్డ్ దగ్గరున్న చెట్టుకు ఉరేసుకొని వ్యక్తి మృతి చెందాడు.ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం చిన్నచింతకుంట మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన మొహమ్మద్ షబ్బీర్ తండ్రి పేరు రసూల్ వయసు (53). వంట మాస్టర్‌గా పనులు చేస్తుండేవాడన్నారు.షబ్బీర్‌తో పాటు కుటుంబ సభ్యులందరూ దాదాపు 15 సంవత్సరాల క్రితం కొత్తకోట పట్టణానికి వెళ్లి జీవనం సాగిస్తున్నట్లు వెల్లడించారు.ఈ నెల16వ తేదిన ఆయన భార్యతో గొడవపడి బయటికి వెళ్తున్నానని ఇంటి నుండి వెళ్లిపోయినట్లు సూచించారు. అప్పటినుండి మృతుడి బంధువులు ఎంత వెతకినా ఆచూకీ లభించలేదన్నారు. మదనాపురంలోని డంపింగ్ యార్డ్ సమీపంలో చెట్టుకు అడ్డ పంచతో ఉరేసుకుని చనిపోయాడని తెలిపారు. శవాన్ని బట్టి మృతుడు దాదాపు రెండు రోజుల క్రితం మద్యం మత్తులో ఉరేసుకొని చనిపోయినట్లు ఉందన్నారు.మృతుడికి ముగ్గురు కుమారులు,ఒక కూతురు ఉన్నారన్నారు.శనివారం మృతుడు షబ్బీర్ భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి.మృత దేహాన్ని శవపరీక్ష కొరకు ప్రభుత్వాస్పత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.

ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

- ప్రతిజ్ఞ చేయించి,ర్యాలీతో అవగాహన..
- ఓటుతో ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడాలి
- తహసీల్దార్ అబ్రహం లింకన్

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు అమరచింత మండల గ్రామాలలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం ఆత్మకూరు పట్టణంలోని మండల తహసీల్దార్ కార్యాలయం దగ్గర ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ షేక్ చాంద్ పాషా విద్యార్థులు ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డిపి ప్రసాద్ రెవెన్యూ కార్యాలయం సిబ్బంది, ప్రభుత్వ పాఠ శాలల విద్యార్థులు ఉపాధ్యాయులు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పిన్నంచర్లలో మండల అభివృద్ధి అధికారి శ్రీరామ్ రెడ్డి నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ఓటర్లచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

అమరచింత మండలంలో.. మండలంలోని సింగంపేట గ్రామంలో జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా.. గ్రామపంచాయతీ కార్యాలయం నందు గ్రామస్తులు ఓటర్లతో పంచాయతీ కార్యదర్శి శంకర్ ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేకల సత్యన్న, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్, గ్రామస్తులు పాల్గొన్నారు.





మదనాపురంలో..

మదనాపురం : ఓటుతో ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకు ముందుకు సాగాలని ఓటర్లకు తహసీల్దార్ అబ్రహం లింకన్ గుర్తు చేశారు.మదనాపురం మండల కేంద్రంలో శనివారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు,అధికారుల చేత ప్రతిజ్ఞ చేయించి, జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ చేపట్టారు.ఎన్నికలలో ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు, ఓటింగ్ ప్రాముఖ్యత గురించి తెలియజేసేందుకు ఓటరు దినోత్సవాన్ని జరుపుకుంటా మన్నారు. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని,వారిని ఓటింగ్ వైపు ప్రోత్సహించేలా అందరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం కృష్ణవేణి, సీనియర్ అసిస్టెంట్ అమీర్,ఆర్ఐ రాజేశ్వరి, సర్వేయర్ సుచరిత, జూనియర్ అసిస్టెంట్లు,రికార్డ్ అసిస్టెంట్లు,కంప్యూటర్ అధికారులు శ్రీనివాసులు, సుమతి,అనిత,సుజాత, నరసింహ, ఆనంద్, రాజేష్,సుమంత్, శ్రీధర్,ఉపాధ్యాయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు,బుక్ కీపర్లు, మండల కాంగ్రెస్ నాయకులు, మదనాపురం యువకులు పాల్గొన్నారు.

మదనాపురం :ఓటు ఆయుధంతో అభివృద్ధికి పునాది వేయా లని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శిలు అన్నారు. మదనాపురం మండలంలోని ఆయా గ్రామాలలో శనివారం ప్రతిజ్ఞ చేయించి, జాతీయ ఓటరు దినోత్సవాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసిలు, అంగన్వాడీ,ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు,యువకులు పాల్గొన్నారు.



ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

- ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి
- మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ సాయి

నవతెలంగాణ- పెబ్బేరు

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని మున్సిపల్ చైర్పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి శనివారం15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పెబ్బేరు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీసాయి, వైస్ చైర్మన్ కర్రెస్వామి, కమిషనర్ గణేష్ బాబు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఓటు అనేది ఒక వజ్రా యుధం అని ప్రతి ఒక్కరు నిర్భయంగా, నిష్పక్షపాతంగా తమ యొక్క అమూ ల్యమైన ఓటును సరైన పద్ధతిలో ఉప యోగించుకోవాలన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను అమలు చేయాలి అన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుంటేనే ప్రజా స్వామ్యం పరిడవిల్లుతుందని అన్నారు. తదన ంతరం మున్సిపల్ సిబ్బంది చేత ఓటు హక్కు పై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చిన్న ఎల్లారెడ్డి, సామాజికవేత్త ఏ బి జె సత్యం సాగర్, నాయ కులు ఎద్దుల సాయినాథ్, మున్సిపల్ సిబ్బంది, బురాన్, కృష్ణయ్య, వార్డ్ ఆఫీసర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) రాష్ట్ర 4 వ మహాసభకు తరలిన నాయకులు

- సీపీఐ(ఎం) బహిరంగ సభకు 500 తరలింపు











నవతెలంగాణ- వనపర్తి

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న సిపిఎం రాష్ట్ర నాలుగో మహాసభల బహిరంగ సభకు వనపర్తి జిల్లా కేంద్రం నుంచి దాదాపు 500 మందికి పైగా తరలి వెళ్లినట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ప్రసంగిస్తూ సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర నాలుగో మహా సభలు జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరగబోతు న్నాయన్నారు.శనివారం జరిగే భారీ బహిరంగ సభకు వనపర్తి పట్టణం నుండి 100 మంది తరలి వెళ్లారని ,జిల్లా నుండి 500 మందికి పైగా తరలి వెళ్లారని తెలిపారు. ఈ బహిరంగ సభకు సీపీఐ(ఎం) పోలిట్ బ్యూరో సభ్యులు బృందాకరత్, బివి. రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగిస్తారు.ఈ మహాసభల్లో తెలంగాణ రాజకీయాల పైన ప్రత్యామ్నాయ విధానాల పైన చర్చించి రాజకీయ విధానం రూపొందిస్తారని తెలిపారు.తెలంగాణ ప్రజా సమస్యలపై అనేక తీర్మానాలు చేసి భవిష్యత్తు కర్తవ్యాలను తీసుకున్నట్లు తెలిపారు. గత మూడు సంవత్సరాల నుంచి తెలంగాణలో సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన ఉద్యమాలను, పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందిస్తారని తెలిపారు. సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర నూతన నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ బహిరంగ సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం .రాజు ,సిపిఎం సీనియర్ నాయకులు వి .నాగేశ్వర్ అడ్వకేట్ ,ఎస్ .నారాయణ, సి. పుల్లయ్య వెంకట్ రెడ్డి సిపిఎం వనపర్తి పట్టణ కార్యదర్శి పరమేశ్వర చారి, పట్టణ కమిటీ సభ్యులు డి .కురుమయ్య ,జి. బాలస్వామి, గంధం మదన్, గంధం గట్టయ్య హనుమంతు, మద్దిలేటి, ఉమా ,బాల పీరు, ఎం. మన్యం, ఎల్లయ్య రత్నయ్య డి. బాలరాజు, ఆంజనేయులు పాల్గొన్నారు.

వీపనగండ్ల :సంగారెడ్డి లో నిర్వహిస్తున్న సిపిఎం రాష్ట్ర మహాసభలకు మండల కేంద్రంతో పాటు గోవర్ధనగిరి బొల్లారం సంగినేనిపల్లి, గోపాల్‌నిన్నే గ్రామాల నుంచి చిన్నంబాయి మండలంలోని గ్రామాల నుంచి సీపీఐ(ఎం) కార్యకర్తలు నాయకులు వాహనాలలో తరలి వెళ్లారు వీపనగండ్లలో గ్రామ కార్యదర్శి ఆసన్న పార్టీ జెండా ఎగరవేశారు. నాయకులు అనంతరం పార్టీ సీనియర్ నాయకులు ఎస్ బాలస్వామి జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి, చిన్నంబాయి మండల కార్యదర్శి వెంకటేష్ సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు మురళి రవి ప్రసాద్, సిహెచ్ వెంకటయ్య మండల నాయకులు ఎండి మహబూబ్ భాష మాజీ సర్పంచ్ మౌలాలి , బాలా గౌడ్ వి కృష్ణయ్య ఈశ్వర్ ,ఆశన్న, కాజా హుస్సేన్ నాయకులు వెంకటస్వామి తిరుపతయ్య , రంగస్వామి, రామచంద్రయ్య గౌడ్ రాముడు ముత్యాలు, వత్తుల రాముడు రామన్ గౌడ్ వెంకన్న గౌడ్ నవీన్ రామకృష్ణ, పడిగన్న షాజహాన్ బాలపీర్ భాను కిరణ్ ధర్మ మౌలాలి శ్రీనివాసులు, వెంకటయ్య పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగు సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర మూడవ మహా సభల సందర్భంగా అమరచింత మండల కేంద్రం నుంచి సీపీఐ(ఎం) నాయ కులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లాల సీనియర్ నాయకులు మహిమూద్, మండల కార్యదర్శి జి ఎస్ గోపి, మండల నాయకులు బి వెంకటేష్, ఎస్ అజయ్, ఏ. బుచ్చన్న, టి రాఘవేంద్ర, కాకి శీను, సుజ్ఞానం, శ్రీనివాసులు షేక్ పాషా తదితరులు తరలి వెళ్లారు.





బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి : రాచాల

నవతెలంగాణ- పెబ్బేరు

బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సమగ్ర కులగణన చేపట్టిందని, దాని ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు పెంచాలని కోరారు. రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు.ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు కల్పించి బీసీల హృదయాల్లో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకుంటారని ఆశిస్తున్నామన్నారు.నామినేటెడ్ పదవుల విషయంలో ఉమ్మడి జిల్లా బీసీ నాయకులకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఇప్పటివరకు రాష్ట్ర స్థాయి పదవులు దాదాపు 10 మందికి ఇవ్వగా అందులో ఒక్క పదవి కూడా బీసీలకు ఇవ్వలేదని, ఈ విషయంపై ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు కూడా మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. త్వరలో భర్తీ చేయనున్న ప్రభుత్వ పదవులలోనైనా బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డిని కోరారు.సింగిల్ విండో ఎన్నికల్లో డైరెక్టర్లకు రిజర్వేషన్లు కల్పించిన ప్రభుత్వాలు అధ్యక్షులకు మాత్రం కల్పించలేదని, దీంతో రాష్ట్రమంతటా ఒకే సామాజిక వర్గం వారు ఆధిపత్యం చెలాయిస్తూ ఎస్సీ,ఎస్టి, బీసీలను రాజకీయంగా అణచివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా ప్రభుత్వంలో నైనా సింగిల్ విండో ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.బీసీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగడంతో పాటు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. బీసీలను ఐక్యం చేసేందుకు త్వరలో ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా బీసీల చైతన్య యాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, పెద్ద మందడి మండల అధ్యక్షుడు రమేష్ సాగర్, నాయకులు రాఘవేందర్ గౌడ్, దేవర శివ, రామన్ గౌడ్, వసంత చారి, గౌతమ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలకు తరలిన నాయకులు



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

సంగారెడ్డి పట్టణంలో శనివారం ప్రారంభమైన సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలకు కల్వకుర్తి నియోజకవర్గం నుంచి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరుశరాములు, సీనియర్ నాయకులు బాల్ రెడ్డి తదితర ముఖ్య నాయకులు వాహనాలలో తరలి వెళ్లారు. సంగారెడ్డిలో జరిగిన ర్యాలీలో వారు పాల్గొన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలో ఎంతో హట్టహాసంగా ప్రారంభమైనట్లు ఆంజనేయులు తెలిపారు.

కొల్లాపూర్ : సంగారెడ్డి పట్టణంలో శనివారం ప్రారంభమైన తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలకు కొల్లాపూర్ సీపీఐ(ఎం) శ్రేణులు బయలుదేరారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) కొల్లాపూర్ మండల కార్యదర్శి బి.శివవర్మ మాట్లాడుతూ సీపీఐ(ఎం) ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల సమస్యలు భూమిలేని నిరుపేదల సమస్యలు కార్మిక హక్కులు కార్మిక చట్టాలు రక్షణకై ఉద్యమాలు కొనసాగిస్తుందన్నారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకరత్, బీవీ.రాఘవులు, ప్రకాష్ కారత్, విజయ రాఘవన్ హాజరవుతున్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నరసింహ, ఈశ్వర్, తారాసింగ్, దశరథం, మండల కమిటీ సభ్యులు ఎండి.సలీం, బాలపీర్, అశోక్, బత్తిని రాజు, బాలు నాయక్, రామకృష్ణ, సభ్యులు చందు, శివ, రాజు, వెంకటస్వామి, వెంకటయ్య, కురుమయ్య, మద్దిలేటి, రవి, శివ, కార్తీక్, సంజీవ్, సాయికుమార్, సురేష్ పాల్గొన్నారు.

పేదల ప్రజల పెద్దన్న తలసాని అనిల్ రెడ్డి

- యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీ గోవింద్ శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-ఊరుకొండ

ఆపదలో ఉన్న ఎంతోమంది బడుగు బలహీనవర్గాలకు చెందిన పేద ప్రజలకు తనవంతు సహాయ సహకారాలు అందించి ఆదుకుంటున్న పేద ప్రజల పెద్దన్న జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అని యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీ గోవింద్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం ఊర్కొండ మండలం రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తాటికొల్ల శ్రీశైలం(50) బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన గుర్రంపల్లి రామచంద్రమ్మ(50) వారం రోజుల క్రితం మృతి చెందారు. ఈ విషయం యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీ ద్వారా విషయం తెలుసుకున్న జననేత జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపి తనవంతు సాయంగా రూ.5వేల చొప్పున నగదును కాంగ్రెస్ నాయకుల ద్వారా మృతుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఓర్సు ఆంజనేయులు, హనుమంత్ రెడ్డి, రాజేష్ కుమార్, పరుషరములు, మల్లయ్య, శాంతయ్య, హరికిషన్, సాకలి గణేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లక్షతులసి అర్చన



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని వట్టెంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సర షట్తిల ఏకాదశి పురస్కరించుకొని త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి మంగళ శాసనాలతో శనివారం లక్ష తులసి అర్చన ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త సందడి ప్రతాప్ రెడ్డి తెలిపారు. లక్ష తులసి అర్చన మహోత్సవాన్ని జడ్చర్ల వాస్తవ్యులు ముటపూర్ నాగేశ్వర్, మణెమ్మ దంపతులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాల నివారణ, రాజ్య క్షేమంగా ఉండాలనే సంకల్పంతో లక్ష తలసి అర్చన చేపట్టినట్లు తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు ఉచిత అన్నదాన వితరణ చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాద స్వామి, వాస ఈశ్వరయ్య, భాస్కరాచారి, కొర్త చంద్రారెడ్డి, గుబ్బ సత్యనారాయణ, దెంది కృష్ణారెడ్డి, భరత్ చెన్నా కృష్ణారెడ్డి, వికాస తరంగిణి వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

కొండనాగుల పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి సస్పెండ్

నవతెలంగాణ - బల్మూరు

నాగర్‌కర్నూలు జిల్లా బల్మూరు మండలంలోని కొండనాగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థినిని చెప్పుతో కొట్టిన ఆంగ్ల ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డిని విధుల నుంచి సస్పెన్షన్ చేస్తూ నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. కొండనాగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి 9వ తరగతి విద్యార్థినిని చెప్పుతో కొట్టిన ఘటన వివిధ సామాజిక మాధ్యమాల్లో ప్రసారమైన సంఘటనపై రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నరసింహారెడ్డి జరిగిన ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని డీఈఓకు ఫోన్ ద్వారా మౌఖిక ఆదేశాలు జారీ చెయ్యగా బల్మూరు మండల విద్యాధికారి నివేదిక ఆధారంగా ఆంగ్ల స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డిని విధుల నుంచి సస్పెన్షన్ చేస్తూ డీఈఓ రమేష్ కుమార్ శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు.

ఎమ్మార్పీఎస్ నూతన వర్గీకరణ కమిటి ఎన్నిక



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని వెన్నచర్ల గ్రామంలో శనివారం ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాజమౌళి, వంగూరి రాంప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్, వర్గీకరణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాజమౌళి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ అధ్యక్షులుగా కోళ్ళ సుదర్శన్, ఉపాధ్యక్షులుగా కూరరవికుమార్, వంగూరి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి వంగూరి శంకర్, దేవరపాగ నాగరాజు, సహాయ కార్యదర్శిగా దేవరపాగ జనార్ధన్, కోశాధికారిగా కుంట్టిపిల్ల రాముడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా గౌరవాధ్యక్షులుగా వంగూరి రాంప్రసాద్, దేవరపాక లక్ష్మీకాంతం, దేవరపాగ శ్యాం కృష్ణ, దేవరపాలక రవికుమార్, దేవరపాగా దేవరాజు, వంగూరి రమేష్ బాబు, వంగూరి దర్శ, దేవరపాగా ఏసులు కార్యవర్గ సభ్యులు వంగూరి స్వామి, దేవరపాగ ప్రదీప్, దేవరపాగ చిన్న, దేవరపాగ మహేష్, దేవరపాగ బాబు, వంగూరి మధు, వంగూరి గోపాల్, అర్జున్, వంగూరి కార్తీక్ దేవరపాగా రాజులను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షుడు, యువకులు, గ్రామ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికిచేసిన కృషి
అభినందనీయం

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

ఐదు సంవత్సరాలపాటు కల్వకుర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి పాలకవర్గం సభ్యులు చేసిన కృషి అభినందనీయ మని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం జరిగిన పురపాలక సంఘం సాధారణ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి గతంలో రూ.10కోట్లు మంజూరు చేయించడం వల్ల పట్టణంలోని సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయించడం జరిగిం దన్నారు. పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. పట్టణంలో ప్రధా నంగా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిం చేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ సత్యం, వైస్ చైర్మన్ షాహిద్, కౌన్సిలర్లు భోజిరెడ్డి, సూర్య ప్రకాష్ రావు, గోరేటి శ్రీనివాసులు, ఎజాస్, సైదులు గౌడ్, చైతన్య కిషోర్ రెడ్డి, నూనె యాదమ్మ తదితరులను ఎమ్మెల్యే శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం వారికి మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ షేక్ మహమ్మద్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం





నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి పట్టణంలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సిబ్బంది చేత ఆయన ప్రతిజ్ఞ చేశారు. ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడదామంటూ సిబ్బంది చేత ఆయన ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డాక్టర్లు యశోద, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : జాతీయ ఓటర్ల దినోత్సవం-2025ను మండల కేంద్రంలో అధికారులు శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రతిఏటా జనవరి 25న భారతదేశం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటోంది. 1950లో భారత ఎన్నికల సంఘం(ఈసీఐ) స్థాపించిన రోజును గుర్తు చేసుకుంటూ కేంద్రం ప్రతిఏటా వేడుకలు నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలోనే మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఓటరు అనే కార్యక్రమంపై అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లక్ష్మీదేవి, తహసీల్దార్ రామకృష్ణయ్య మాట్లాడుతూ 18ఏళ్లు నిండిన ప్రతి ఒకరు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు హక్కును ఉపయోగించు కోవాలని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు ఇతర అధికారులు పాల్గొన్నారు.


బల్మూరు : మండల కేంద్రంలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు. చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం కోసం ఓటును మించి ఏమీ లేదు. నేను కచ్చితంగా ఓటు వేస్తానంటూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, యువకులు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా శనివారం కొల్లాపూర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ సి. రమేష్ కుమార్ అధ్యక్షతన ఓటర్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో కలిసి పట్టణంలో ఓటు హక్కుపై ఫ్లకార్డులను ప్రదర్శిస్తూ నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కళాశాల సిబ్బంది విద్యార్థులు కలిసి ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎం.విష్ణు, ఎం.కురుమయ్య, సోఫీపాషా, కేశవులు, బాలరాజు, శివుడు, మహాదేవుడు, బాలు, అనిత, మౌనిక, బోధనేతర సిబ్బంది తిరుపతయ్య, బాలయ్య, వనజ కుమారి, మల్లికార్జున్, భాషా, వెంకటస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, అంబేద్కర్ చౌరస్తాలో శనివారం జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించ కొని ప్రజలతో కలిసి ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జనుంపల్లి శ్రీరాములు, నాయబ్ తహసీల్దార్ రవి కుమార్, ఆర్ఐ బాలరాజు, సీనియర్ అసిస్టెంట్ భారతిబాయి, ఎంఈఓ రఘునాథ్ శర్మ, సిబ్బంది భగవంత్, రాఘవేందర్, రమేష్, మణెమ్మ, నిరంజన్ తదితరులు ఉన్నారు.

పెద్దకొత్తపల్లి : అంతర్జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం తహసీల్దార్ కార్యాలయం ముందు తహసీల్దార్ జే.కే.మోహన్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం నుంచి హైస్కూల్ వరకు గ్రామ ప్రముఖులు, ఉపాధ్యాయులు విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ముందుత ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రమేష్ నాయక్, ఆర్ఐ వెంకటేష్, ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారిని శిరీష, గ్రామ ప్రముఖులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ : మండల కేంద్రంలో తహసిల్దార్ కార్తీక్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం జాతీయ ఓటర్ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పురవీధుల విధిగా ర్యాలీ నిర్వహించారు. 18ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఫ్ల కార్డులు ప్రదర్శించారు. అనంతరం శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారి పక్క వెంబడి అంబేద్కర్ విగ్రహం వద్ద సీనియర్ ఓటర్లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, వెంకటయ్య గౌడ్, ఎర్ర శీను, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.





గణిత శాస్త్ర జాతీయ స్థాయి వర్క్‌షాప్ విజయవంతం



నవతెలంగాణ-బిజినేపల్లి

మండల పరిధిలోని పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ (అటానమస్) కళాశాలలో శనివారం నిర్వహించిన జాతీయ స్థాయి వర్క్ షాప్ విజయవంతమయ్యింది. వర్క్ షాప్ చైర్మన్, కన్వీనర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాములు ఆధ్వర్యంలో గణిత శాస్త్రం పాత్ర, ఆవిష్కరణలపై జాతీయస్థాయి వర్క్ షాప్‌కు ముఖ్య అతిథిగా హాజరైన గణితశాస్త్ర పరిశోధకులు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ కె.రమేష్ బాబు గణిత నమూనా తయారీ, దాని అనువర్తనాలలో ఆవిష్కరణలను వివరించారు. ఇంజనీరింగ్, జీవశాస్త్రం, ఆర్థిక శాస్త్రం, పర్యావరణ శాస్త్రం వంటి విభిన్న రంగాలలో వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడంలో గణిత నమూనా తయారీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.గణిత నమూనా తయారీ యొక్క ప్రాథమికాలను అర్థం చేసుకోవడానికి, గణిత నమూనా తయారీలో వినూత్న విధానాలను అన్వేషించడానికి, వివిధ విభాగాలలో గణిత నమూనా తయారీ యొక్క అనువర్తనాలను వివరించారు. వర్క్‌షాప్ చైర్మన్, కన్వీనర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాములు మాట్లాడుతూ గణితం మానవులతో పరిశోధన, విశ్లేషణ యొక్క విత్తనాన్ని నాటుతుందని, గణిత పరిశోధన సమాజానికి అధ్యయనాలు, పురోగతిలో కూడా సహాయపడుతుందన్నారు. మనల్ని ప్రగతిశీల దేశంగా మార్చే వివిధ పరిశోధన విజయాలకు గణితం ప్రధానమైందని తెలిపారు. అనంతరం కళాశాల విద్యార్థులు గణితశాస్త్ర అనువర్తనాలపై ప్రదర్శించారు. ఈ వర్క్‌షాప్‌లో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మజ, లైబ్రేరియన్ డాక్టర్ వర్కాల శ్రీనివాసులు, అధ్యాపకులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ సుష్మ శివ, డాక్టర్ రాధా కుమారి, డాక్టర్ స్వప్న, డాక్టర్ నాగలింగం, మనోజ్ కుమార్, వెంకటేష్, రవికుమార్, రమేష్, యాదగిరి, మహేశ్వర్ జి, ప్రకాష్ బాబు, ప్రవళిత, అధ్యాపకేతర బృందం అక్బర్, కురుమయ్య, బాలస్వామి, నగేష్ వివిధ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులున్నారు.

ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి చేద్దాం

- విద్యా కమిటీ రాష్ట్ర చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్



నవతెలంగాణ -కల్వకుర్తి

ఆర్యవైశ్యుల అభ్యున్నతికి సమిష్టిగా కృషి చేద్దామని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర విద్యా కమిటీ చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్ పిలుపునిచ్చారు. మండల అధ్యక్షుడు కొండూరు గోవర్ధన్ అధ్యక్షతన కల్వకుర్తిలో శనివారం నిర్వహించిన ఆర్యవైశ్య మండల, మహిళ, యువజన విభాగం నూతన కమిటీ ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, మహాసభ రాష్ట్ర కార్యదర్శి విసన కర్రల చంద్ర కుమార్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జూలూరు రమేష్ బాబు, వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కల్వ మనోహర్, ప్రధాన కార్యదర్శి కల్మిచర్ల రమేష్, కోశాధికారి శివ జగదీశ్వర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి గంప శ్రీనివాసులు, అదనపు ప్రధాన కార్యదర్శి చిగుల్లపల్లి శ్రీధర్, వంగూరు అధ్యక్షుడు మేడిశెట్టి సురేష్, వెల్దండ అధ్యక్షుడు ఉప్పు ఆంజనేయులు, ప్రచార కార్యదర్శి మిర్యాల రాజయ్య, లక్ష్మీనారాయణ, వాసవి క్లబ్ అధ్యక్షుడు బాదం రాఘవేందర్ ఉన్నారు.

అట్టహాసంగా ప్రమాణ స్వీకారం..

కల్వకుర్తి మండల పట్టణ మహిళా యువజన విభాగం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. మండల శాఖ అధ్యక్షునిగా గంధం ప్రసాద్, కార్యదర్శిగా జూలూరు వెంకటేష్, కోశాధికారిగా ఆకుతోట రవి కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కొండూరు కృష్ణయ్యలను మహాసభ విద్యా కమిటీ చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్ ప్రమాణ స్వీకారం చేయించారు. పట్టణ మహాసభ అధ్యక్షునిగా వాసా శేఖర్, ప్రధాన కార్యదర్శిగా సంబు ముత్యాలు, కోశాధికారిగా జూలూరు వీరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గార్లపాటి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, మహిళా విభాగం అధ్యక్షురాలుగా మౌనిక, ప్రధాన కార్యదర్శిగా రాణి, కోశాధికారిగా రమాదేవిలతో జిల్లా ప్రధాన కార్యదర్శి కల్మిచర్ల రమేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. యువజన విభాగం అధ్యక్షునిగా సంభూతరుణ్, ప్రధాన కార్యదర్శిగా గిరిబాబు, కోశాధికారిగా రేవంత్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నితిన్ కుమార్‌లతో జిల్లా కోశాధికారి శివ జగదీశ్వర్ ప్రమాణస్వీకారం చేయించారు. వారితోపాటు వారి కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో ఆవోప, వాసవి క్లబ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

- ఘనంగా అభయుడికి శకతోత్సవం



నవతెలంగాణ - ఊరుకొండ

నాగర్‌కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండపేట శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. శనివారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఊరుకొండ పేట చిరివెల్లి కృష్ణమూర్తి శర్మ అర్చకుల వారి గృహం నుంచి ఉత్సవమూర్తిని పల్లకిలో మంగళ వాయిద్యాలతో ఆలయ ప్రవేశం చేశారు. అనంతరం స్వామివారికి ధ్వజారోహణం మూలస్వామి వారికి పంచామృత అభిషేకం నూతన వస్త్రధారణ వెండి ఆభరణములతో అలంకారములతో వేద పండితుల మధ్య సహస్ర నామార్చన నిర్వహించారు. అనంతరం శకతోత్సవం(బండ్లు తిరుగుట) కార్యక్రమాన్ని దేవాలయ కమిటీ చైర్మన్ నారెడ్డి సత్యనారాయణ రెడ్డి, దేవాలయ పాలకమండలి సభ్యులు, ఆలయ ఈవో సత్యచంద్రారెడ్డి, వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, భక్తుల సమక్షంలో జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది, అర్చకులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, భక్తులున్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందచేత



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని సాతాపూర్ గ్రామానికి చెందిన సాలే అంజయ్య ఆరోగ్య సమస్యతో బాధపడుతూ మెరుగైన చికిత్స చేయించుకోని స్థితిలో ఉండడంతో ఈ విషయాన్ని సాతాపూర్ గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు శివ రాజేశ్వర రావు మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.55వేల చెక్కును మంజూరు చేయించారు. ఆ చెక్కును శనివారం కాంగ్రెస్ యువ నాయకులు శివ రాజేశ్వరరావు బాధితునికి మంత్రి ఆదేశాల మేరకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు గోపాలరావు, మాజీ ఎంపీటీసీలు నారాయణ రావు, వడ్డే వెంకటయ్యలు, యూత్ కాంగ్రెస్ జూపల్లి యువసేన నాయకులు అరెపల్లి అర్జున్ యాదవ్, కే.నగేష్, కొత్తపేట అర్జున్ సాగర్, సాయి గౌడ్, బోయరాజు, ఎముండ్ల కురుమయ్య, ఖాసీం, నర్సయ్య, శివ, కే.అర్జున్, రమణ, సౌటవిష్ణు, శివరాజు, వెంకటస్వామి, సుధాకర్, ఎస్.ఆంజనేయులు, రమేష్, శివరాజు, జీ.కురుమయ్య, వార్డ్ మెంబర్స్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలకు సిద్ధం

నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండల కేంద్రంలోని మల్లేశ్వరం గ్రామంలో ప్రాథమిక పాఠశాల గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముస్తాబవుతుంది. దీనితోపాటు మండలంలో అన్ని ప్రభుత్వం, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముస్తాబ్ అవుతున్నాయి. పాఠశాలలలో ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులు తమ తమ పాఠశాలలను అందంగా అలంకరించుకున్నారు.

ఆచార్య ఎల్లూరి శివారెడ్డికి సన్మానం



నవతెలంగాణ-కొల్లాపూర్

కొల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన ప్రముఖ కవి, రచయిత, విమర్శకులు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య ఎల్లూరి శివారెడ్డి రచించిన 'మనసు పూచిన పూలు' పుస్తకావిష్కరణ సభ శుక్రవారం రాత్రి హైదరాబాదులోని తెలంగాణ సరస్వత పరిషత్ హాల్లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కొల్లాపూర్ కవి మిత్రులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డిని ఘనంగా శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా తెలుగు భారతి సాహితీ సంస్థ ప్రధాన కార్యదర్శి వేదార్థం మధుసూదన శర్మ మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజకవర్గం, చిన్నంబాయి మండలంలోని కాలూరు గ్రామానికి చెందిన ఆచార్య ఎల్లూరి శివారెడ్డి గొప్ప చదువులు చదివి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో రీడర్, ప్రొఫెసర్‌గా, తెలుగు శాఖ అధ్యక్షులుగా, పాఠ్యప్రణాళిక సంఘం చైర్మన్‌గా వివిధ హోదాలలో విధులు నిర్వహించడమే కాకుండా, ఎంతో మంది పరిశోధక విద్యార్థులకు గైడుగా వ్యవహరించారన్నారు. ఆ తర్వాత తెలంగాణ సారస్వ పరిషత్‌కు డాక్టర్ సి.నారాయణరెడ్డి అధ్యక్షులుగా, శివారెడ్డి కార్యదర్శిగా పనిచేశారని, నారాయణ రెడ్డి అనంతరం తెలంగాణ సారస్వత పరిషత్ కార్యదర్శిగా కొనసాగుతున్నారన్నారు. అంతకుముందు పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా రెండు పర్యాయాలు సేవలందించారని గుర్తు చేశారు. ఆచార్య శివారెడ్డి కొల్లాపూర్ ప్రాంతానికి చెందిన వ్యక్తి కావడం ఈ ప్రాంతానికే గర్వకారణమని కొల్లాపూర్ కవులు అభిప్రాయపడ్డారు. శివారెడ్డి భవిష్యత్తులో మరిన్ని రచనలు చేయాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రముఖ కవులు పెద్దురి వెంకట దాసు, రఘువీర్, ప్రతాప్, మేనావత్ రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్ర మండపానికి విరాళం



నవతెలంగాణ-వెల్దండ

మండలం పరిధిలోని పెద్దాపురం గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి మండపానికి మాజీ ఉపసర్పంచ్ కొప్పు ఎర్రయ్య రూ.5వేల విరాళం శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వీరబ్రహ్మేంద్రస్వామి భక్తులు పాలకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నెంటరాజు వీరారెడ్డి, చేన్నోజు, అంజనా చారి, దుర్గాపురం యాదయ్య, చేన్నోజు ప్రసాద్, కృష్ణమాచారి, పసుపుల రాఘవేందర్, అంజన్‌కుమార్, కాగుల మల్లేష్, బైండ్ల వెంకటయ్య, నెంటశీను, పోలే శ్రీను, మేస్త్రి పోలే యాదయ్య, కాగుల శ్రీనివాస్, మల్లేష్ యాదవ్, రాజు యాదవ్, నెంట శ్రీను, సాయి కిరణ్ ఉన్నారు.

ఎక్సైజ్ దాడుల్లో 300 లీటర్ల బెల్లం పానకం



నవతెలంగాణ-వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని కొత్త తండా, కలిమిరాల తండాలలో కల్వకుర్తి ఎక్సైజ్ పోలీసుల శనివారం దాడుల్లో 300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. బుధవారం నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా దాడులు నిర్వహించగా బెల్లం పాకంతో పాటు నాలుగు లీటర్ల ద్వారా ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ దాడులలో కల్వకుర్తి సీఐ వెంకటరెడ్డి, డీటీఎఫ్ సీఐ కవితా రెడ్డి, సిబ్బంది మహేష్, మాధవి, ఏలీయా, ప్రశాంత్ తదితరులున్నారు.

వెలుమలపల్లిలో.. తాగునీరు లేక ఇబ్బందులు



నవతెలంగాణ-వంగూరు

మండలంలోని వెలుమలపల్లి గ్రామంలో త్రాగునీరు లేక గత 25 రోజుల నుంచి ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఏర్పడిందని ఆ గ్రామస్తులు పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు ఇంటింటికి నల్ల పేరుతో ప్రతి ఒక్కరికి త్రాగునీరు అందేదని, ప్రస్తుతం తాగునీరు అందక కొంతమందిమీ ఇబ్బందులు ఎదుర్కోక తప్పడం లేదని, నీరు తాగాలంటే బావి బోరు దగ్గరికి వెళ్లి తెచ్చుకోవాల్సిందేనని తెలిపారు. తాగునీరు అందడం లేదని అధికారుల పాలకుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం చలికాలంలోనే నీటి ఎద్దడి తిప్పలు తప్పడం లేదంటే ముందు ముందు ఎట్లా ఉంటుందొనని భయాందోళన చెందుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సంబంధించి నీటి ఎద్దడిని లేకుండా చేయాలని కోరారు.

మడేల్లయ్య ఆలయానికి విరాళం..



వెల్దండ : మండల పరిధిలోని బైరాపూర్ గ్రామంలో నూతనంగా నిర్వహిస్తున్న శ్రీ వీరమహేశ్వర మడేలయ గుడి నిర్మాణం కొరకు గ్రామ కాంగ్రెస్ నాయకులు తిరుగుడు రాజు రూ.50వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో అధ్య క్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఆర్య రమేష్, యాదగిరి, దశరథం, కాశయ్య, భరత్, సైదులు, కృష్ణయ్య, కృష్ణ, మహేష్, మల్లేష్, వెంకట్ నారి, వెంకటేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

బడిబయటి పిల్లల తల్లిదండ్రులకు అవగాహన

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా ఆపరేషన్ స్మైల్ - కార్యక్రమంలో భాగంగా సంబంధిత శాఖల సమన్వయంతో డ్రాప్ అవుట్ పిల్లలకు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చినట్లు జిల్లా సంక్షేమ అధికారి సునంద ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెండు టీంలను ఏర్పాటు చేసి జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించి పిల్లలు పాఠశాలలో చదువుకునే విధంగా క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20న టీం- ఏ గద్వాల మండలం లో 8 మంది పిల్లల్ని, టీం -బి రాజోలి మండలంలో 14 మంది పిల్లల్ని, 21వ తేదీన టీం- ఏ గట్టు మండలంలో 15 మంది పిల్లల్ని టీం- బి కె.టి.దొడ్డి మండలంలో 01 మంది పిల్లల్ని, 22వ తేదీన టీం - ఏ ధరూర్ మండలంలో 16 మంది పిల్లల్ని టీం- బి మల్దకల్ మండలంలో 04 మంది పిల్లలను,23 వ తేదీన అయిజ మండలంలో టీం - ఏ 14 మందిని, 24వ తేదీన గద్వాల మండలం టీం - ఏ 04 మందిని, టీం - బి అలంపూర్ మండలం లో 02 మందిని, 25వ తేదీన గద్వాల మండలంలో టీం - ఏ 02 మందిని ఈ వారం రోజులలో మొత్తం బాలురు 65, బాలికలు 15,మొత్తం 80 మంది పిల్లల ఇండ్లను సందర్శించి వారందరికి బడికి వెళ్లి చదువుకోవాలని కౌన్సిలింగ్ ఇచ్చి బడికి వెళ్లే విధంగా చేయడం జరిగిందని అన్నారు . ఇప్పటి వరకు బాలురు 137, బాలికలు 38, మొత్తం 175 మంది పిల్లల హెూమ్ విజిట్ చేసి వారందరికీ కౌన్సిలింగ్ ఇచ్చి బడికి వెళ్లే విధంగా చేయడం జరిగిందని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు.

శ్రీకృష్ణ స్వామి దేవస్థానంలో అన్నదానం



నవతెలంగాణ-మల్దకల్

మండలం సద్దనోని పల్లి స్వయంభు శ్రీ క్రిష్ణ స్వామి దేవస్థానందు శనివారం సందర్భంగా దేవాలయ సన్నిధానంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చి స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు అవుతారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు అసౌకర్యం కలగకుండా దేవస్థాన ఈవో పురేందర్ ఆధ్వర్యంలో అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని భావించి భక్తుల సహకారంతో ప్రతి శనివారం అమావాస్యనాడు భక్తులకు అన్నదానకార్యక్రమం ఏర్పాటు చేయించారు. అన్నదాత. విజయ్ తండ్రి ముసలన్న గట్టు మండల నివాసి. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ స్వామి పూజ అర్చకులు పూజారి కృష్ణయ్య పూజారి పాండురంగ స్వామి, అన్నదాన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బడి బయట పిల్లల సర్వే



నవతెలంగాణ-ధరూర్

మండల పరిధిలోని దోర్నాల గ్రామంలో బడి బయట పిల్లల గురించి సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో చాలా కాలంగా పాఠశాలకు రాని ,అసలే పాఠశాల కు వెళ్ళని పిల్లల తల్లిదండ్రులను కలిసి వారి పిల్లలను పాఠశాలకు పంపే విధంగా వారిని ప్రేరేపించారు. అలాగే గ్రామంలోని పిల్లల తల్లిదండ్రులను కలిసి, మీ ఊరికి బస్సు ఏర్పాటు అయినది, కాబట్టి మీరు కచ్చితంగా పాఠశాలకు పంపాలన్నారు. ధరూర్ ఉన్నత పాఠశాల కు వెళ్ళని విద్యార్థుల తల్లిదండ్రులకు చెప్పారు. కార్యక్రమంలో ఎంఈఓ రవీంద్రబాబు, సిఆర్పి నర్సింహులు తదితరులు ఉన్నారు.

ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్

- 30న లక్ష డబ్బులు వెయ్యి..

గొంతుకలు జిల్లా సన్నాహక సమావేశం



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

లక్ష డప్పులు వెయ్యి గొంతుకలు కార్యక్రమ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు రాజేష్ పిలుపునిచ్చారు. శనివారం పాత ఎంపీడీవో కార్యాలయం వద్ద విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణను తెలంగాణ రాష్ట్రం లో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ వెయ్యి గొంతులుబిలక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం జనవరి 30 న నిర్వహించే జోగులాంబ గద్వాల జిల్లా సన్నాహక మహా ప్రదర్శన కు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల నాయకులు కోరారు. క్షణం వృథా చేయకుండా పూర్తి స్థాయిలో కార్యక్రమంలో నిమగ్నమై ఉండాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మహా ప్రదర్శనకు వచ్చే ప్రతి కార్యకర్త తన డప్పును సంకకు వేసుకుని రావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి మందకృష్ణ మాదిగ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అశోక్ మాదిగ, కన్నా మాదిగ, జిల్లా కో కన్వీనర్ పరుశరామ్, చింతరేవుల ఆంజనేయులు,మాన్యం మాదిగ, తిమ్మన్నా అమరావయి. యేసన్న మాదిగ గట్టు, రాజు మాదిగ,తిక్కన్న మాదిగ.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబ సభ్యులను పరామర్శా

నవతెలంగాణ- ధరూర్

ధరూర్ మండలం కేంద్రం యువజన కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రటరీ సుకన్య తల్లి ఎలిజబేతమ్మ(రంగమ్మ) అనారోగ్య కారణంగా మరణించారు జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను పరామర్శిచారు.మండల సీనియర్ నాయకులు పటేల్ శ్రీనివాసులు, డి.ర్ శ్రీధర్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి జోగులాంబ గద్వాలజిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్ తిరుమలేష్,యువజన కాంగ్రెస్ జోగులాంబ గద్వాల జిల్లా జనరల్ సెక్రటరీ యేసు, వానపల్లి ప్రహ్లద్, బంగి నవీన్, అల్లపాడు గోపాల్, నర్సింహులు గద్వాల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, ఇమ్మనియల్ యువజన నాయకులు, రాజేష్ ఇటక్యాల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, ఓబులోనిపల్లి పర్శ, సత్యన్న, బారస అంజి, తెలుగు తిమప్ప, దారప్ప, సవరప్పా, నాయకులు, కార్యకర్తలుఉన్నారు.



బహిరంగ సభకు తరలిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు రాష్ట్ర 4వ మహాసభలకు జోగులాంబ గద్వాల జిల్లా నుండి వివిధ మండలాల నుంచి సీపీఐ(ఎం) శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి మాట్లాడుతూ సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు నేటి నుంచి 28 వరకు నాలుగు రోజులపాటు సంగారెడ్డి పట్టణంలో జరగనున్నాయని ఈ మహాసభలకు గద్వాల నుండి కూడా ప్రజలు సిపిఎం శ్రేణులు అధిక సంఖ్యలో హాజరవుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)ం జిల్లా కమిటీ సభ్యులు జి.రాజు, రేపల్లె దేవదాసు ,పరంజ్యోతి, వివి నరసింహ, మద్దిలేటి ఉప్పేర్ నరసింహ, ఈదన్న, నర్మద, రమేష్, మండలాల కార్యదర్శులు వెంకటేశ్వర్లు ,తిమ్మప్ప, వివిధ మండలాల నాయకులు మేకల నరసింహులు, మోష రఘు బాలకృష్ణ శివ కృష్ణ సవారన్న నరసింహ అయ్యప్ప ,మధు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలుకు నేడు శ్రీకారం

- కలెక్టర్ బి ఎం సంతోష్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం నుండి శ్రీకారం చుట్టడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. జిల్లాలోని ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ప్రతిష్టాత్మక నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం చేపట్టాల్సిన చర్యల గురించి తెలియజేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి మండలంలో ప్రజా ప్రతినిధులను సంప్రదించి వారి సూచన మేరకు ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసుకోవాలన్నారు. ఎంపిక చేసిన ప్రతీ గ్రామంలోనూ పథకాల ప్రారంభోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేదిక, షామియానా, తాగునీరు వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లను చేయాలన్నారు.



ప్రజాప్రతినిధులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించాలని, మధ్యాహ్నం ఒంటి గంటకు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టాలన్నారు. ఎంపిక చేసిన గ్రామంలోనే నాలుగు పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశంతో కూడిన వీడియోను ప్రదర్శించాలన్నారు. ఒక్కో పథకానికి గాను ప్రత్యేకంగా ఒక్కో బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఆహార భద్రత కార్డులకు తహసీల్దార్ నేతృత్వంలో,ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపీడీఓ ఆధ్వర్యంలో, రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి నేతృత్వంలో, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి గాను ఏ.పీ.ఓ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను నియమించాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు ఓవరాల్ ఇంచార్జీలుగా వ్యవహరిస్తూ నాలుగు సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. గ్రామాలకు వెళ్లడానికి ముందే ఆయా పథకాలకు సంబంధించిన లబ్దిదారుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జాబితాలో నూటికి నూరు శాతం అర్హులు మాత్రమే ఉండేలా సరి చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనర్హులు ఉండకూడదని అన్నారు. ప్రజాపాలన గ్రామ సభల సందర్భంగా వచ్చిన దరఖాస్తులను సైతం పరిశీలించి, ఆయా పథకాల కింద అర్హుల పేర్లను జాబితాలో చేర్చాలని, పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలోనే వారికి కూడా పథకాల మంజూరీకి సంబంధించిన ప్రొసీడింగ్స్ అందించాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా తప్పనిసరి లబ్ది చేకూరేలా చొరవ చూపాలని అన్నారు. అదే సమయంలో అనర్హులకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి విమర్శలు, ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూరేలా చూడాలన్నారు. టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, మండల సాయి ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దేశ భవిష్యత్తు ఓటర్ల చేతిలోనే :కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

దేశ భవిష్యత్తు ఓటర్ల చేతుల్లో ఉన్నందని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకొని సక్రమంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కాంప్లెక్స్ నుండి కృష్ణవేణి చౌక్ వరకు నిర్వహించిన ఓటర్ల అవగాహన ర్యాలీకి జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో అధికారులు,విద్యార్థులు పాల్గొని ప్లే కార్డులు చేతబట్టి మన ఓటు మన హక్కు, ఓటు ఈజ్ యువర్ వాయిస్ వంటి నినాదాలతో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 ఏళ్ళు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటర్ నమోదు చేయించి, ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటు అనేది పౌరుడి హక్కు మాత్రమే కాదు, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తివంతమైన ఆయుధమని అన్నారు. మీ అభిప్రాయం ప్రభుత్వానికి చేరాలంటే, పాలసీ మేకింగ్‌లో మీ వంతు పాత్ర ఉండాలంటే , ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు వేయాలని పేర్కొన్నారు.నేటి విద్యార్థులే రేపటి పౌరులు, అందుకే వారిలో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించాడం జరిగింది. ప్రతి పౌరుడి బాధ్యతలో ప్రధానమైనది ఓటరుగా నమోదు కావడం, ఓటు హక్కును వినియోగించుకోవడమని తెలిపారు.ఓటు వేయడం ద్వారానే మీ వాయిస్ ను ప్రభుత్వానికి చేరవచ్చు," అని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం 17 ఏళ్ల నిండినవారికి ఓటరుగా నమోదు అయ్యే అవకాశం కల్పించిందని అన్నారు. అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుకోవాలని,ఆన్‌లైన్‌లో కూడా తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని, బూత్ లెవెల్ ఆఫీసర్లు ఇంటింటికీ వచ్చి ఈ ప్రక్రియను సులభతరం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ప్రదేశంలో ఓటింగ్ అందుబాటులో ఓటు హక్కును అందరికీ చేరువ చేయడానికి ప్రభుత్వం దూర ప్రాంతాలు, దీవులు, లేదా అందుబాటులోకి రానివంటి ప్రాంతాల్లో కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందని గుర్తు చేశారు. జిల్లా లోని గుర్రం గడ్డ గ్రామం వంటి దీవి ప్రాంతాల్లోకి బోట్ లైన్ల ద్వారా ఓటర్లను చేరుకోవడం కోసం ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం ఇంత కృషి చేస్తున్నా పట్టణ ప్రాంతాల్లో చాలా మంది ఓటు వేయడానికి ముందుకు రావడం లేదు,పల్లెల్లో ఓటింగ్ శాతం మంచి స్థాయిలో ఉన్నప్పటికీ, పట్టణ ప్రాంతాల్లో కూడా ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకుని తమ హక్కును వినియోగించుకోవాలని అన్నారు. మీరు ఎక్కడ ఉన్నా ఎన్నికల సమయంలో కచ్చితంగా ఓటు వేయాలని సూచించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యతగా పేర్కొంటూ, అందరూ ఓటర్లుగా నమోదు చేసుకుని అవగాహన పెంపొందించి, తమ ఓటు హక్కును వినియోగి ంచడం ద్వారా దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో భాగస్వామ్యం కావాలని అన్నారు.ఆ తర్వాత, ర్యాలీలో పాల్గొన్న అందరూ ఓటర్ ప్రమాణం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, బీసీ సంక్షేమ శాఖ మరియు స్వీప్ నోడల్ అధికారి రమేష్ బాబు, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సరోజ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గట్టు : మండల పరిధిలోని ఆలూరు గ్రామంలోజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతినెల నిర్వహించే తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమాజంలో ఉపాధ్యాయుడు నాగరాజు మాట్లాడుతూ 68 మంది విద్యార్థులకు గాను సుమారు 55 మంది విద్యార్థుల తల్లిదండ్రులు హాజరైనారు. విద్యార్థుల



యొక్క స్పెషల్ టెస్ట్ పరీక్ష ఫలితాలను ఐ.ఎఫ్.పి.(డిజిటల్) ద్వారా చూపిస్తూ సబ్జెక్ట్ సంబంధించి,ఓవరాల్ గా,మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థుల గురించి ప్రధానోపాధ్యాయులు కే.నాగరాజు తల్లిదండ్రులకు తెలియజేశారు. సమావేశంలో భాగంగా విద్యార్థుల ప్రవర్తన, నైతిక విలువలకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించారు. తల్లిదండ్రులు ఇచ్చిన సలహాలు, సూచనలు స్వీకరించి పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించే విధంగా కృషి చేస్తామని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు తెలియజేశారు. అదేవిధంగా జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో ఓటర్ దినోత్సవ సందర్భంగా ఓటింగ్ పద్ధతులను నిర్వహించారు.కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు.నాగరాజు ఉపాధ్యాయులు నారాయణ, సుధాకర్ రెడ్డి, రాజేష్ కుమార్, చక్రధర్, సుజాత, శ్రీకాంత్, బలప్ప పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం : ఎస్పీ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధమని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవడం అందరి బాధ్యత అని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం ను పురస్కరించుకొని శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ, అధికారులు, సిబ్బందితో కలసి ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశంలో18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని,ప్రతి ఎన్నికలలో తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని సూచించారు.ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా రాజ్యాంగ స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయవచ్చన్నారు. ప్రపంచ దేశాలలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం కలిగిన భారతదేశంలో ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన బాధ్యత పౌరులుగా మనందరి పైనా ఉన్నదన్నారు. ప్రజలను చైతన్యం చేయడం, వారికి ఓటు విలువ గురించి అవగాహన కల్పించడం ద్వారా ప్రజలంతా ఓటర్లుగా నమోదు చేసుకునేలా కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్పి వై.మోగిలయ్య, సాయుధ దళ డి.ఎస్పి నరేందర్ రావు, ఏ. ఓ సతీష్ కుమార్, ఎస్పి ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ఆర్.ఐలు వెంకటేష్, హారీఫ్, కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పేదవారికి చేరాలి

నవతెలంగాణ-గట్టు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రతి పేదవాడికి చేరే విధంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని అధికారులను తెలియజేశారు. జోగులాంబ గద్వాల జిల్లా మాజీ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ, తప్పెట్లమోర్స్, శీను మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎంతోమంది ప్రజలకు నిరాశలుగా మిగిలించిన ఆనాటి ప్రభుత్వం ఇప్పుడు రాష్ట్రంలో ప్రజలు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వైపు అభివృద్ధి కొరకు ఎదురుచూస్తున్నారు తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఆహార భద్రత రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రవేశపెట్టడం జరిగినది అయితే జిల్లాలోని గ్రామాలు మండల తాలూకా మున్సిపాలిటీ పరిధిలో జరిగినటువంటి గ్రామ సభలను విజయవంతంగా కొనసాగించిన అధికారులకు ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మకంగా ఈ పథకాలను అభివృద్ధి వైపు నడిపించే విధంగా ఉంటాయన్నారు, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎప్పటికీ అండగా ఉంటుందని ప్రజాపాలన గ్రామ సభల సందర్భంగా వచ్చిన దరఖాస్తులను సైతం పరిశీలించి, నిజమైన అర్హుడికి పథకాలు అందే విధంగా ఆయా పథకాల అర్హుల పేర్లను జాబితాలో చేర్చాలన్నారు.ప్రజలకు మనమిచ్చే భరోసానే రేపు మనల్ని మన పార్టీని గుర్తుపెట్టుకుంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు పేదవాడికి చేరే విధంగా అధికారులు చూడాలని ఆయన అన్నారు.

విద్యార్థులను పాఠశాలకు క్రమం తప్పకుండా పంపించాలి

నవతెలంగాణ- ధరూర్

గద్వాల్ జిల్లా ధరూర్ మండలం లోని ఎంపీపీఎస్ ఓబులను పల్లి పాఠశాల యందు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం పిటియం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చిరంజీవి నాయుడు మాట్లాడుతూ విద్యార్థుల యొక్క సామర్థ్యాలను తల్లిదండ్రుల సమక్షంలో పరీక్షించడం జరిగింది అదేవిధంగా విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులు కోరారు. ప్రతిరోజు కూడా విద్యార్థులను పాఠశాలకు క్రమం తప్పకుండా పంపించాలన్నారు అప్పర్ నమోదు విషయంలో ఉపాధ్యాయులకు సహకరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వసంత్ కుమార్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ కురువ సురేష్, పరమేష్, గోవింద్, గ్రామ పెద్దలు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నాగి రెడ్డికి ఘన నివాళ్లు

- జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు



నవతెలంగాణ-గట్టు/ ధరూర్

కె.టీ.దొడ్డి మండల మండల పరిధిలోని సుల్తానాపూర్ గ్రామానికి చెందిన గద్వాల తిమ్మప్ప కురవ నాగి రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే వారి స్వగృహానికి వెళ్లి వారి యొక్క భౌతిక కాయానికి పూలమాల వేసి,నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు. గద్వాల బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అంజనేయస్వామి బ్రహ్మోత్సవాలకు సరితమ్మకు ఆహ్వానం

నవతెలంగాణ-ధరూర్

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలంలోని పెద్ద చింతరేవుల గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి2 నుంచి జరిగే ఉత్సవాలకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మను ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు డి.ఆర్.శ్రీధర్, వ్యవస్థాపక వంశీ యులు గిరిరావు, కార్య నిర్వహణాధికారి కవిత, కూర ఆంజ నేయులు, రాజు, అమరేష్, వెంకటన్న, శ్రీనివాసులు, రామాంజ నేయులు, గోవర్ధన్ ఉన్నారు..



రాష్ట్రం మహాసభలకు తరలిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-మక్తల్

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు(సీపీఐ(ఎం))రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా 25వ తేదీన సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించే బహిరంగ సభకు మక్తల్ ఏరియా కమిటీ కార్యదర్శి పుంజనూరు ఆంజనేయులు, సీఆర్. గోవింద్ రాజ్, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అశోక్, శివ, బ్యాగరీ నరసింహ, వాకిటి వెంకటయ్య, నరసింహ, సూర్యప్రకాష్, నయీమ్ తదితరులు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం రాష్ట్ర భవిష్యత్తు కోసం సకల జనుల సంక్షేమ కోసం జరిగే సిపిఎం రాష్ట్ర నాల్గవ మహాసభలను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అసమానతలు లేని సమాజం కోసం నిరంతరం పోరాడుతూ అణగారిన జాతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ సీపీఐ(ఎం) మాత్రమేనన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్య వైద్యం అందాలని, రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించాలని భూమి లేని పేదలందరికీ భూమి పంపిణీ చేయాలని, వారి సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేస్తున్న సీపీఐ(ఎం) పార్టీ కి అండగా నిలబడాలని కోరారు. ఈ మహాసభలకు సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్, బీవీ.రాఘవులు, సహా రాష్ట్ర నాయకత్వం హాజరవుతారన్నారు. 25 నుంచి 28 వరకు 4రోజుల పాటు మహాసభలు జరుగుతాయని, ఈ మహాసభలలో గత పోరాటాలను సమీక్షించి భవిష్యత్ పోరాటాలకు ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు. 25వ తేదీన సంగారెడ్డి పట్టణములో పీఎస్ఆర్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామని తెలిపారు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం వెంటనే ప్రారంభించాలన్నారు. ఈ బహిరంగ సభకు మక్తల్ మండలంలోని సీపీఐ(ఎం) కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. బీజేపీ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, విద్యార్థులు మహాసభలను విజయం కోరారు. కార్యక్రమంలో మక్తల్ ఏరియా కార్యదర్శి పుంజనూర్ ఆంజనేయులు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు నాలుగు పథకాలు ప్రారంభం : ఎంపీడీఓ

నవతెలంగాణ- క్రిష్టా

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, రైతు భరోసా 4 పథకాలను ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంటలకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభిస్తారని మండల ఎంపీడీవో జానయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని ఆలంపల్లి ఒక గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని ఆ గ్రామంలో నాలుగు పథకాలను ప్రారంభిస్తున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరవుతున్నట్లు తెలిపారు. కావున అర్హులైన లబ్ధిదారులు గ్రామ ప్రజలు అందరూ హాజరుకావాలని ఆయన కోరారు.

రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోండి

- మండల వ్యవసాయ అధికారి గణేష్ రెడ్డి

నవతెలంగాణ-ఊట్కూర్

యాసంగి 2024-25 గాను కొత్తగా తేది 1 జనవరి 2025 లోపు పట్టాదారు పాసు పుస్తకం వచ్చిన రైతులు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోగలని మండల వ్యవసాయ అధికారి గణేష్ రెడ్డి శనివారం ఒక ప్రకటన తెలిపారు. రైతులకుకావల్సిన ధృవ పత్రాలురైతు భరోసా అప్లికేషన్ ఫారం పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డ్ జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ (సేవింగ్ అకౌంట్)తీసుకొని మీ సంబంధిత గ్రామ విస్తరణ అధికారిఇవ్వగలరని సూచించారుగతంలో రైతు భరోసా డబ్బులు పడుతున్న వాళ్ళు ఎలాంటి పత్రాలు ఇవ్వాల్సిన అవసరం లేదని వారికి ఎదవిధిగా పాత అకౌంట్‌లోనే రైతు భరోసా డబ్బులు జమ అవుతాయన్నారు.

వ్యక్తి అదృశ్యం

నవ తెలంగాణ- ఊట్కూర్

గ్రామం నుండి వ్యక్తి అదృశ్యం ఆయన సంఘటన మండల పరిధిలోని అవుస లోని పల్లి గ్రామంలో చోటుచేసుకుంది అదృశ్యమైన వ్యక్తి భార్య వడ్ల తిమ్మమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు శనివారం ఒక ప్రకటనలో ఆమె తెలిపారు వివరాల ఈ విధంగా ఉన్నాయి అవుసలోని పల్లి గ్రామానికి చెందిన వడ్ల లక్ష్మయ్య ఈనెల 24 సాయంత్రం దాదాపు నాలుగు గంటల సమయంలో దుస్తులను ఇస్త్రి (ఐరన్) చేసుకుని వస్తానని ఇంటి నుండి బయటికి వెళ్లిపోయాడు ఎంతసేపటికి రాకపోవటంతో బంధువుల ఇంట్లో గ్రామంలో వెతికిన ఆచూకీ లభించలేదని ఆమె పేర్కొన్నారు తనకు ముగ్గురు సంతానం ఉన్నారన్నారు తన భర్త ను వెతికి పట్టాలని పోలీసులకు ఆమె విజ్ఞప్తి చేశారు.

గుండాల ఆలయ కమిటీ వైస్ చైర్మన్ గా అరుణ్ కుమార్ నాయక్..



నవతెలంగాణ-వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని గుండాల ఆలయ కమిటీ వైస్ చైర్మన్ అరుణ్ కుమార్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వైస్ చైర్మన్‌గా అల్లం తోట బావి తండాకు చెందిన అరుణ్ కుమార్ నాయక్ ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ అరుణ్ కుమార్ నాయక్ మాట్లాడుతూ.. ఎన్నికలు సహరించిన చైర్మన్ , కమిటీ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వైస్ చైర్మన్‌గా ఆలయ అభివృద్ధికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ ల సహకారంతో కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఆంజనేయస్వామి పుస్తక ఆవిష్కరణ..



నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి పేరుమీద నంబి నారాయణ రచించిన రచనలు, పాటలు కలిగిన పుస్తకాన్ని శనివారం ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ నారెడ్డి సత్యనారాయణ రెడ్డి, నంబి నారాయణ తనయుడు నంబి శ్రీరాములు, మనవడు నంబి ప్రవీణ్ కుమార్ ల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. ఆంజనేయ స్వామి పేరు మీద రచించిన రచనలు, పాటలు అమోఘమని.. భక్తి పరవశాన్ని కళ్ళకు అద్దినట్లుగా రచించడం ఆదర్శప్రాయం.. అభినందనీయమన్నారు. ఇట్టి పుస్తకాన్ని పోతిరెడ్డిపల్లి గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు పెద్దిరెడ్డి జంగారెడ్డి ప్రచురణ చేయడం పట్ల అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ పాలక మండలి సభ్యులు, సిబ్బంది, భక్తులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

లక్ష పోస్టుకార్డ్‌లతో సీఎంకు ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్



నవతెలంగాణ-మక్తల్

ధర్మ సమాజ్ పార్టీ నారాయపేట జిల్లా కమిటీ ఆద్వర్యంలో డీఎస్పీ అధినేత డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలో జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజు రాష్ట్ర వ్యాప్తంగా జరిగే జెండా ఆవిష్కరణల వద్ద భారత రాజ్యాంగ ప్రతిమ, దాని రూపశిల్పి డాక్టర్ బీఆర్.అంబేద్కర్ చిత్రపటం పెట్టాలని భారతరాజ్యాంగ విలువలు బోధించాలని ప్రతిజ్ఞ సమయంలో భారతరాజ్యాంగ పీటిక పటించాలని పై మూడు డిమాండ్‌లకు జీఓ చేయాలనీ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మక్తల్, మానవ హక్కుల నాయకులు మద్దిలేటి, మొగుద్దుంపూర్ మాజీ సర్పంచ్ మోహన్, శంకర్, రాజేష్, రాముచే పోస్ట్ కార్డు రాయించి పోస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు పార్ల డేవిడ్, శివరాజ్, శామ్, మూర్తి, బలిజ వీరేష్ సూర్యప్రకాష్, వగ్గుల మోహన్ తదితరులు పాల్గొన్నారు. .

పల్లె పోరుకు సిద్ధం.. రిజర్వేషన్లపై టెన్షన్



నవతెలంగాణ-ఊట్కూర్

గ్రామాలు పోరుకు సర్వం సన్నతమవుతున్నారు. ప్రభుత్వం రిజర్వేషన్లను ప్రకటించటమే ఆలస్యం ఎన్నికలు నిర్వహించేందుకు యంత్రాంగం ఏర్పాటు చేస్తున్నట్లు మండలంలో ప్రచారంలో ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది . మండలంలోని గ్రామపంచాయతీలో స్థానిక ఎన్నికల సందడి మొదలవుతుంది. ఆశావాహులు గ్రామాలలో ప్రజలకు పలకరింపులు ప్రారంభించారు. వచ్చే నెలలో ఎన్నికల షెడ్యూలు విడుదల చేసే అవకాశం ఉందని ప్రచారం జోరు అందుకున్నది. దీనితో మండలంలోని 23 గ్రామ పంచాయతీలో 220 వార్డులలో ఎన్నికలు జరుగుతాయి. అయితే పాత రిజర్వేషన్లు ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తారా లేక కొత్త రిజర్వేషన్లు ప్రకటించి మారుస్తారా అనే దానిపై సంసిద్ధంలో నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు ఉన్నారు. గ్రామాలలో సామాజిక వర్గాలను బట్టి రిజర్వేషన్లు అంచనా వివిధ రాజకీయ పార్టీల నాయకులు వేసుకుంటున్నారు.

స్థానిక ఎన్నికలు ఫిబ్రవరిలో లేదా మార్చిలో ఎన్నికలు జరుగువచ్చానే ప్రచారం మండలంలో ఊపందుకుంది. రిజర్వేషన్ల విషయం తెలి స్తే గ్రామాలలో పోటీ చేయడానికి రాజకీయ నాయకులు సిద్ధం చేసుకుంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపి స్తుండడంతో నాయకుల్లో టెన్షన్ మొదలవుతుంది. ప్రస్తుతం ఉన్న పార్టీలో ఉండాలా లేదా వేరే పార్టీలో జంపు కావాలా అనే సంసిద్ధంలో కొంతమంది రాజకీయ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఉండొచ్చని మండలంలో చర్చ జరుగుతుంది.

గ్రామాలలో కొంతమంది పార్టీలకు పని లేకుండా ప్రజలకు ఓటర్లను పలకరిస్తూ నడుస్తున్నారు. దాదాపు పది సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడంతో కాంగ్రెస్ పార్టీలో నాయకులు స్థానిక సంస్థ ఎన్నికల పై జోష్ పెంచుకున్నారు. గతంలో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ, ఎంపీపీగా (మాజీ ప్రజా ప్రతినిధులు) ఎక్కువ శాతం బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారి గెలుపొందారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. ఎన్నో సంవత్సరాల నుంచి పార్టీకి పనిచేసినవారు ఈసారైనా స్థానిక ఎన్నికల్లో తమకు పదవి యోగం ఉంటుందని వారిలో ఆశలు ఉన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ స్థానాలపై ఆశలు పెంచుకొని వివిధ పార్టీల నాయకులు పార్టీ పెద్దల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం మొదలు పెట్టినట్లు మండలంలో చర్చ జరుగుతుంది.



ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



నవతెలంగాణ-ఊట్కూర్

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన ఊట్కూర్‌లో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా తహసిల్దార్ చింతా రవి మాట్లాడుతూ ఓటు హక్కు విలువ అవగాహన కల్పించారు. మద్యానికి డబ్బులకి ఓటు అమ్ముకోవద్దని నిష్పక్షపాతంగా ఓటుహక్కు వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలని వివరించారు. కార్యక్రమంలో ఎస్సై కృష్ణంరాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ సూర్య ప్రకాశ్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ అరవిందకుమార్, ఆర్ఐ, బీఎల్వోలు, లింగం, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఐదుగురు సీనియర్ సిటిజన్స్‌ను సన్మానించారు.

మరికల్ : మండల కేంద్రంలో శనివారము తహసీల్దార్ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ నుంచి తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. తహసీల్దార్, ఎస్సై రాములు, ఎంపీడీవో కొండన్న, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మనదేశ ప్రజలు సంప్రదాయాలను స్వేచ్ఛ యుత, విపక్షపాత ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం, భాష, లేదా ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలలో నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం తహసీల్దార్ మాట్లా డుతూ ప్రజలకు బలమైన ఆయుధము ఓటు హక్కు అన్నారు. ఓటు హక్కు డబ్బుకు గాని, మద్యానికి, బానిసలు కాకుండా, యువతి, యువకులు, ప్రజల నిర్భయంగా ఓటు హక్కు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లో అప్లికేషన్ దరఖాస్తు చేసుకోవచ్చని, బీఎల్ఓను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ సుధాకర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ విష్ణు, చరణ్ తేజ, మురళి, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, ఎంపీడీవో కొండన్న, మరికల్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, మండల అధ్యక్షులు బి.వీరన్న, పి.రఘు, దండు రాములు, ఎల్.రాములు, ఎం.వేణు,రాజేష్, అఖిలపక్ష నాయకులు, అంగన్వాడీ టీచర్లు విద్యార్థులు, యువకులున్నారు.

క్రిష్టా : మండల కేంద్రంలో ఓటర్ల దినోత్సవాన్ని శనివారం తహసీల్దారు బి.వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ పుర వీధుల్లో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. గ్రామ ప్రధాన కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయించారు. ఓటు హక్కు ప్రాధాన్యతపై అధికారులు అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరుగా పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. అర్హులందరూ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. పాఠశాల విద్యార్థులకు రంగోలి పోటీలను నిర్వహించి ప్రశంస పత్రంతో పాటు బహుమతులను అందించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, బీఎల్ఓలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అంబేద్కర్ చిత్ర పటాని ఉంచి జెండా ఆవిష్కరణ చేయాలి

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు డీకే నరసింహ మాదిగ

నవతెలంగాణ-ఊట్కూర్

నేడు జరుగు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ చిత్ర పటాన్ని ఉంచి జెండా ఆవిష్కరణ చేయాలి? అలాగే ప్రభుత్వ, ప్రయివేట్ విద్య, వైద్య వ్యవసాయ, తదితర సంస్థల్లో ఏర్పాటు చేసి ప్రభుత్వ జెండా ఆవిష్కరణ చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు డీకే.నరసింహ మాదిగ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి సామ్యవాద, గణతంత్ర దేశంగా ఆవిర్భవించి పౌరులకు విశేషమైనహక్కులు, బాధ్యతలు, స్వేచ్ఛను పీఠిక ద్వారా రాజ్యాంగం కల్పించింది అని అంబేద్కర్ కాంక్షించిన భావాలు ప్రభుత్వ సంస్థలు గుర్తించాలని సూచించారు. అంబేద్కర్ చిత్రపటం పెట్టకుండా జెండా ఎగరవేయడం అంటే అంబేద్కర్ అవమానపరచడం అవుతుందని అందులో భాగంగా దళితులపై ఉన్న వివక్ష స్పష్టంగా కనబడుతుందన్నారు. ఎస్సీ రిజర్వేషన్లను జనాభా ప్రతిపాదికన ప్రభుత్వాలు వెంటనే అమలు పరచాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు డీకే.నరసింహ మాదిగ, శంకర్ మాదిగ, అశోక్ మాదిగ, నరసింహ మాదిగ, రాజు మాదిగ, వెంకట్ మాదిగ తదితరులు డిమాండ్ చేశారు.

మా పొలాలకు దారెటు?

- బ్రిడ్జి నిర్మాణం చేయకుండా కేవలం వర్షపు నీరు కోసమే..
- భారత్ మాల రోడ్డు పనులు ఆగడం లేదు..
- ప్రతి ఊరికీ వెళ్లాలన్న చుట్టూ తిరిగి రావాల్సిందే



నవతెలంగాణ-మల్దకల్

మండలం తాటికుంట గ్రామ శివారులో భారత్ మాల 6 వే హైవే రోడ్డు వలన రైతులు తమ పొలాల బాట ఎలా వెళ్ళాలో అర్థం కాక తీవ్ర సతమతం అవుతున్నారు.అంతే కాక గతంలో ఉన్న బాటను తీసేసి బాట లేకుండా చేశారు. మా పొలాలకి వెళ్ళాలంటే రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి గతంలో ఉన్న బాట నీ కూడా అదేవిధంగా బాట ఉండేలాగా చేయాలని రైతులు తమ గోడును విన్నవించుకున్నారు. కాబట్టి వెంటనే అక్కడ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి బాట ఉండేలాగా డ్రాప్‌లు కట్టి అన్ని వాహనాలు ఎడ్ల బండ్లు తిరిగే విధంగా బాటను చేయాలని కోరారు. బాట వేయకుండా కేవలం వర్షపు నీరు పోయే లాగ మాత్రమే ఒక కాల్వ మాత్రమే నిర్మాణం జరుగుతుందన్నారు. కాబట్టి వెంటనే భారత్ మాల హైవే కాంట్రాక్టర్ లు బ్రిడ్జి నిర్మాణం చేసి బాట చేయాలన్నారు. అని రైతుల తమ ఆవేదన ను వ్యక్తం చేశారు. తాటికుంట గ్రామానికి చెందిన రైతులు ఆవేదనతో వ్యక్తం చేస్తున్నారు. రైతు తలారి సవారి భారత్ మాల రోడ్డు పనులు తాటికుంట గ్రామానికి చెందిన రైతులు ఎన్ని మార్లు చెప్పినా కూడా భారత్ మాల రోడ్డు కాంట్రాక్టర్లు వినిపించుకోకుండా వారికి దారి లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న మధుసూదన్ రెడ్డి భారత్ మాల రోడ్డు పనులు వర్షపు నీరు పోవడానికి మాత్రమే చేస్తున్నారు తప్ప ఎడ్లబండ్లు సైకిల్ మోటార్లు పోవడానికి చాలా ఇబ్బందికరంగా ఉందంటూ రైతు చిన్న మధుసూదన్ రెడ్డి తెలిపారు. చంద్రశేఖర్ రెడ్డి భారత్ మాల రోడ్డు పనులు ఎంతమంది చెప్పిన ఆగేటట్లు లేదంటూ మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. భారత్ మాల రోడ్డు పనులు వారికి ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారే తప్ప ఏ రైతుల ఆవేదనలు వారి చెవులకు వినిపించడం లేదన్నారు.

భారత్ మాల రోడ్డు పనులను అడ్డుకుందామంటే సంబంధిత అధికారులు వారికి వత్తా సు పలికేదే తప్ప భారత్ మాల రోడ్డు కాంట్రాక్టర్లను పిలిపించి సమావేశం నిర్వ హించి ఆయా గ్రామాల రైతులకు ఇబ్బంది కలగకుండా చూసే విధంగా పై అధికారులు చొరవ తీసుకుని ఇప్పటికైనా తాటికుంట గ్రామానికి చెందిన రైతుల ఆవేదన ఉన్నతాధికారులకు తెలుపుతున్నట్లు తాటికుంట గ్రామానికి చెందిన రైతులు తెలిపారు.



గ్రామ తాగునీటి సమస్యలపై అవగాహన



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలంలోని కందేన్‌పల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా నీటి సమస్య, రోడ్ల సమస్య, డ్రైనేజీ సమస్య, ఎంతగానో ఉన్నది. చాలా దుర్మార్గమైన స్థితిలో నడుస్తున్న ఏ ఒక్కరు పట్టించుకోలేని పరిస్థితుల్లో ఉన్నారు. స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి కందేన్‌పల్లి గ్రామంలో నీటి సమస్య చాలా కఠినమైన స్థితిలో ఉంది. మీరు వెంటనే స్పందించి బోర్లు వేసి, సింగల్ మోటార్ ఊర్లో వేయించాలని గ్రామస్తులు తెలిపారు. రాజకీయం కొన్ని రోజులే పదవులు కొన్ని రోజులే మన ఊరు సమస్య మనం ముందుండి అదే ఓటు వేసి గెలిపించిన నాయకుడిచేత తీర్చుకోవాన్నారు. విద్యకి, స్కూల్లో ఆహారానికి మంచి భోజనం చిన్న పిల్లలకి అందించాలని పలు కాలనిలో తాగునీటి సమస్య, వీధి బల్బులు వెలగక, ఎంతగానో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న గ్రామ వాసులు, అలాగే యువకులు పెద్ద మొత్తంలో చాలా ఆవేదన కు గురి అవుతున్నారు. నూతనంగా గ్రామాలలో గ్రామసభలు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు అలాగే ప్రభుత్వం పథకాలు అందిస్తుందని సభలు నిర్వహణలో చాలామంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన సామాన్య ప్రజలకు కరువుగా గ్రామాలు ఉన్నాయి.చిన్న చిన్న పల్లెటూరులో ఏ లాంటివి అందలేని పరిస్థితిలో ఉన్న మార్పు లేని ప్రభుత్వాల మధ్యన జీవనం కొనసా గిస్తూ, జిల్లా స్థాయిలో ఉన్న కలెక్టర్లు పలు అధికారులు గ్రామ సమస్యలు ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకోవాల్సిన అత్యవసరం ఉందని తెలుస్తోంది. పట్టణాల ప్రాంతాల కంటే గ్రామాలలో ఎక్కువ సమస్యలు నెలకొల్పి ఉండి కూడా ,రాబోయే ఫిబ్రవరి నెలలో స్థానిక సర్పంచుల ఎలక్షన్లు ఉన్నాయి. కాబట్టి ఓట్ల చైతన్యం కోసం తప్ప మరేమీ లేదని చెప్పారు. గ్రామస్తులు అందరూ ప్రతి ఒక్కరు ఎమ్మెల్యే దృష్టికి, ఎంపీడీఓ దృష్టికి, ఎమ్మార్వో దృష్టికి, కలెక్టర్ దృష్టికి, ఎస్పీ దృష్టికి మన గ్రామం యొక్క సమస్యను కేవలం కొందరి సమస్య కాకుండా ప్రతి ఒక్కరికి సమస్య అని ముందుకు తీసుకెళ్లి కేవలం రాజకీయపరంగానే కాకుండా ఒక గ్రామ కుటుంబంలాగా గ్రామాలలో నివసిస్తున్నప్పుడు మనకళ్ళ ముందు జరుగుతున్న అన్యాయాన్ని, వాటి గురించి కూడా పట్టించుకోకుండా జీవనం కొనసాగిస్తున్నాం. వాటి సమస్యల గురించి ప్రతి ఒక్కరు కేవలం ఓట్ల రాజకీయ కోసం కాకుండా రాబోయే తరానికి గ్రామం అభివృద్ధి చేసుకునేలా ఏ సమస్య లేకుండా చూడాలి. గ్రామ సమస్యలు అడిగే నాధుడే లేకపాయే.ప్రతి ఒక్కరూ వాళ్లకు నచ్చిన రాజకీయ పార్టీలలో తిరగడం గాని వాళ్ళ లీడర్లని ఎన్నుకోవడం అది ఉత్తమం. కానీ ఏ రాజకీయంలో ఉన్న మన కడుపు నింపి ఏ సమస్య లేకుండ అందించే నాయకున్ని కోరుకొని ఊర్లో ఉన్న ప్రతి సమస్యను వాళ్ళ దృష్టికి తీసుకెళ్లి మన గ్రామాన్ని అభివృద్ధి చేసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిది కాబట్టి అందరం కలిసి మెలిసి ఐక్యతతో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఎమ్మెల్యే దృష్టిలో పెట్టే అవకాశం. మనది ప్రతి ఒక్కరు సహకరిస్తూ ఇంకా ఎన్నో సమస్యలను పరిష్కారా నికి కృషి చేయాలని రాజకీయ నాయకులను పార్టీలకు అతీతంగా అడగాలి. ఒక్కరి పరిష్కారంతో ముందుకు అడుగులు వేస్తూ పర్యవరణాన్ని కాపాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరి పరిష్కారం తీరుస్తూ ఎన్ని ప్రభుత్వాలు మారిన మన బ్రతుకులు మార్చేలా మనం ఆలోచించాలి. కాబట్టి కలిసి ఐక్యతలో ముందుకు నడుద్దాం. మన గ్రామాన్ని అభివృద్ధి చేస్తూ తాగునీటి సమస్య కాకుండా ఇంకా ఎన్నో భూముల సమస్య రోడ్ల నిర్మాణం, చేపట్టాలి.తాగడానికి నీళ్లు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. ప్రతి లీడర్లు నాయకులు కార్యకర్తలు,ఎన్నికల వేళలో కాకుండా రాబోయే ఐదేళ్ల ఏమీ అభివృద్ధి చేయగలము అనీ చెప్పి చేయగలిగే నాయకులను ఎన్నుకొని మన గోసలు తీర్చుకుందాం. అది గుర్తుపెట్టుకుని పని చేసిన వాడే రేపటికి గుర్తుండేలా ఆకలితో ఓటు అమ్ముకునే వాడు కాదు. రాబో యే స్థానిక ఎన్నికల్లో మంచి నాయకున్ని ఎన్నుకో కుల పిచ్చి, మత పిచ్చి లేని వాడిని, గ్రామ అభివృద్ధినీ పిల్లలు ఎదుగుదల కోసం ప్రజల మధ్య ఉండే ప్రజల సమస్యలకు నీకు న్యాయం చేయగలరనే నమ్మకం ఉంటే నిత్యవసర ధరలు పెరిగిన నిరుద్యోగం పెరిగిన, కార్పొరేట్ కంపెనీలకు తొత్తులుగా మారని వాడు ఐదేళ్ల రాజకీయా నాటకం పేదోడికి అన్నం పెట్టె లా రైతన్నను న్యాయం చేసేలా కోరుకుందాం నీ చేతుల్లోనే ఉంది. గుర్తుంచుకో మన మార్పుకు ముందుండి నడిపించే నాయకుడిని ఎన్నుకో మన సమస్య మనదే మనమే పోరాడాలి.